జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రకటనకర్త ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ | మంగళవారం 28 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :194 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 4:55 । చంద్రాస్తమయం: 4:16 తిథి: శుద్ధ త్రయోదశి మ. 3:40 వరకు, తదుపరి చతుర్దశి నక్షత్రం: మూల ఉ. 11:04 వరకు, తదుపరి పూర్వాషాఢ యోగం: వైధృతి రా. 12:22 వరకు, తదుపరి విష్కంభం కరణం: కౌలవ ఉ. 3:40 వరకు, తదుపరి గరజ తెల్ల. 4:37 వరకు, తదుపరి వణిజ లిలి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## పనితీరు మారాలి



- ఉద్యోగులకు సీఎం చంద్రబాబు సూచన
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు

## ప్రభుత్వ బడి నుంచి మిషన్ 'శక్తిశాట్'కు ఎంపిక



- విద్యార్థిని జెస్సీకి మంత్రి లోకేశ్ అభినందనలు
- గ్లోబల్ లూనార్ మిషన్ 'శక్తిశాట్'కు ఎంపికైన విద్యార్థిని జెస్సీ
- మంత్రి నారా లోకేశ్‌ను కలిసి అభినందనలు అందుకున్న వైనం
- జెస్సీ భవిష్యత్ ప్రయత్నాలకు పూర్తి మద్దతు ఇస్తామని భరోసా
- ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఈ ఘనత సాధించిన తూర్పుగోదావరి విద్యార్థిని
- రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావంటూ జెస్సీని కొనియాడిన మంత్రి

**అమరావతి**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అసాధారణ ప్రతిభతో ప్రపంచ వేదికపైకి అడుగుపెట్టిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రపంచంలోనే తొలి ఆల్–గర్ల్స్ గ్లోబల్ లూనార్ క్యూబ్‌శాట్ 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం విద్యార్థిని కందుల జెస్సీ, సోమవారం ఉండవల్లిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసింది. ఈ సందర్భంగా జెస్సీని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి, ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ధవళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో - మిగతా3లో



## యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

- అధికార, విపక్షాల మధ్య కుదిరిన సయోధ్య!
- జూలై 28న యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ
- పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు
- విపక్షాల నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు



## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర

- రూ. 500 నోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపాల్
- భారత కరెన్సీపై ఆంక్షలు సడలించిన నేపాల్
- రూ. 200, రూ. 500 నోట్ల వినియోగానికి అనుమతి

## ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు



- పండగలా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- ప్రచారంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి కరపత్రాల పంపిణీ
- కూటమి విజయాలు తెలియచేస్తున్న నేతలు

**అమరావతి**

కేబినెట్ మినిస్టర్ నుంచి క్యాడర్ వరకు. ఎమ్మెల్యే నుంచి సాధారణ కార్యకర్త వరకు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నాయకులు ప్రజల్లోకి వస్తున్నారు. చంద్రబాబు విజనరీతో చేస్తున్న అభివృద్ధి, పేదల బతుకులు మార్చేందుకు అందిస్తున్న సంక్షేమాన్ని పూస గుచ్చినట్లు వివరిస్తూ కరపత్రాలు అందజేస్తున్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు చెబుతూనే, ఇంకా తీర్చాల్సిన సమస్యల గురించి ఆరా తీస్తున్నారు. కూటమి - మిగతా3లో



## అంగన్‌వాడీల బలోపేతానికి మరో అడుగు

- ఇక సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగుల సేవలు
- అంగన్‌వాడీల్లో వినూత్న కార్యక్రమం
- ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మానసిక వికాసం, నైతిక విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ఆకివీడు రామాలయానికి

## సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



- ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు అనుమతి
- నిర్మాణ వ్యతిరేక పిటిషన్ కొట్టివేత
- కలెక్టర్ ఎన్‌వోసీ చట్టబద్ధమేనని స్పష్టీకరణ
- ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అభ్యంతరం లేదన్న కోర్టు



## అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

- కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ వార్నింగ్!
- విద్యార్థులపై పోలీసుల చర్యలు ఒప్పందానికి విరుద్ధమని కేంద్రంపై సీజేపీ ఆరోపణ
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకొని అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్
- అలా జరగకుంటే మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వార్నింగ్



## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తత తగ్గడంతో చమురు ధరల పతనం
- బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు ఏడు శాతం వరకు తగ్గుదల
- దౌత్యపరమైన పరిష్కారంపై మార్కెట్‌లో ఆశలు
- ఇంకా పూర్తిగా తొలగని సరఫరా అంతరాయ భయాలు
- చమురు పతనంతో రూపాయికి భారీ ఊరట

ఒక్కరోజే 7 శాతం పతనం

# డివైఎఫ్ఐ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 27 (ప్రజా జ్యోతి)**ంభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా ఎనిమిదవ మహాసభలు ఆగస్టు 10 11 వ తేదీలలో జమ్మలమడుగు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు సోమవారం నాడు జిల్లా మహాసభల పోస్టర్ను ప్రవేట్ స్కూల్ యూనియన్ అధ్యక్షులు టీ రత్నం ముఖ్య అతిథిగా హాజరై రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ యూనియన్ అధ్యక్షులు టి రత్నం గారు మాట్లాడుతూ.... డివైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా మహాసభలు జమ్మలమడుగులో జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రదం కావాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు యువత సమస్యల కోసం నిరంతరం స్పందిస్తూ ముందుకు సాగాలని ఆయన కోరారు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... డివైఎఫ్ఐ జిల్లా మహాసభలో జమ్మలమడుగు వేదిక గా మొట్టమొదటిసారి జరుగుతున్నాయని అన్నారు ఈ మహాసభలకు నలుమూలల నుండి నాయకత్వం హాజరవుతారని వారు తెలిపారు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారు నిరుద్యోగ యువత సమస్యలు అజెండాగా రూపొందించి ఈ మహాసభలో చర్చిస్తామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను మరిచారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న టువంటి విధానాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ యువతీ యువకులు పోరాటాల ద్వారా హక్కుల కోసం నిరంతరం పోరాడుతు న్నటువంటి ఏకైక యువజన సంఘం డివైఎఫ్ఐ అన్నారు కాబట్టి జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు ఈ మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రత్నం స్కూల్ హెడ్మాస్టర్ సుబ్బయ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ బద్వేల్ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ సుధాకర్ సహాయ కార్యదర్శి నరసింహ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.




# పాలనకూటమి ప్రభుత్వానిది!..

**జర్జిమెంట్ ప్రజలది!..**
**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో!..**
**క్లస్టర్ఇంచార్జీ వాళ్ళ రంగారెడ్డి!..**
**తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**

**వి.ఆర్.పురం,జులై27(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పాలన కూటమి ప్రభుత్వానిది,జర్జిమెంట్ మీదేనని,తెలుగుదేశంపార్టీ,క్లస్టర్ ఇంచార్జీ వాళ్ళ రంగారెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,అన్నారు.సోమవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ, కార్యక్రమాన్ని రేఖపల్లి గ్రామంలో,లాంఛనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,రెండు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వంచేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు విజయాలుపై ప్రజలకువివరించామని, చెప్పారు.ఈ కార్యక్రమం యొక్కముఖ్య ఉద్దేశం జాతీయతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారాచం ద్రబాబునాయుడు, సూచనలతో రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రంపచోడవరం నియోజకవర్గం,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,ఆదేశానుసారం ఈకార్యక్రమం గ్రామ,గ్రామమున నిర్వహించడం జరుగుతుందని వివరించారు,ఇంటింటికీ విజిట్ కార్యక్రమంలో ప్రజల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుందని తెలిపారు.సంక్షేమ కార్యక్రమాల అమలు,అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరణ లభిస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు.పెన్షన్లు కోసం చూస్తున్నామని వీలైనంత త్వరగా ప్రభుత్వం సహకరించాలని ప్రజలు వివరించారని పేర్కొన్నారు.విద్యా,వైద్యం,ఉపాధి,రాష్ట్రంలోఅద్భుతంగా ఉన్నాయని ప్రజలువిశ్వశిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య,యూనిట్ ఇన్చార్జులు బొర్రా నరసిం హారావు,బీరకా ప్రకాష్ రావు,ముత్యాల చంద్రశేఖర్,సవలం రాజేంద్రప్రసాద్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం అప్పారావు,మాజీ కార్యదర్శి బురక కన్నారావు,వడ్డిగూడెం శివాలయం చైర్మన్ బొర్రా ఆదినారాయణ,బోదుబోయిన సురేష్, చక్రపాణి, వెంకమ్మ,కోట్ల వాసు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# పాత కక్షలే ప్రాణం తీశాయి - ముగ్గురు నిందితుల అరెస్ట్

**బాపట్ల జూలై 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నగంజాం మండలం సంతరావూరులో ఇటీవల సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. పాత కక్షల నేపథ్యంలో గొర్రెల కాపరిని దారుణంగా హత్య చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ తెలిపారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. సంతరావూరుకు చెందిన ఆతిన శ్రీను అలియాస్ శ్రీనివాసరావు కుటుంబ విభేదాల కారణంగా గత ఏడాదిగా ఒంటరిగా జీవిస్తున్నాడు. తన కుటుంబ సమస్యలకు ఎదురింట్లో నివసించే ఉప్పాల వెంకట నారాయణ కుటుంబమే కారణమని భావించి తరచూ వారితో గొడవపడుతుండేవాడు. ఈ కక్షను మనసులో పెట్టుకున్న ఉప్పాల వెంకట నారాయణ తన స్నేహితులు కొత్తగొర్ల సుబ్రహ్మణ్యం, చేకూరి బలరాంలతో కలిసి జూలై 23 అర్ధరాత్రి సమయంలో గొర్రెల దొడ్డి వద్ద నిద్రిస్తున్న శ్రీనివాసరావుపై కర్రలతో దాడి చేసి, తీవ్రంగా కొట్టి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఇంకొల్లు సీఐ ఎం. రామానాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ముగ్గురు నిందితులను సోమవారం ఉదయం సంతరావూరు సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు.




# ఆగస్టు9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం!..

**వి.ఆర్.పురం,జులై27(ప్రజాజ్యోతిప్రతినిధి)** ఆగస్టు9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించు కుందాంమని ఆసంఘంనాయకులు, పిలుపునిచ్చారు. సోమవారం,రేఖపల్లి లో గల ఆదివాసీ నాయకపోడు సేవాసంఘం జెండాదిమ్మవద్ద అన్ని ఆదివాసి సంఘాల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈసమావేశంలో ఆయా సంఘాలనాయకులుమాట్లాడుతూ,వచ్చేనెల ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఉన్నందున ఈయొక్క కార్యక్రమాన్ని అన్ని ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఒకపండగవాతావరణంలో జరుపుకోవాలని,కోరారు. ఆదివాసి హక్కులుచట్టాలుతదితర హక్కులపై ఆదివాసి సంఘాల నాయకులు కలిసిపనిచేయాలని పేర్కొన్నారు. ఈనెల 30వ తారీకు అనగా గురువారం, ఏ.ఎస్.డి. ఎస్,ప్రాంగణంలోఅన్ని ఆదివాసి సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈసమావేశానికి సంఘాల నాయకులు అన్ని రాజకీయపార్టీలోఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు ఈసమావేశం రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు సేవాసంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ, గిరిజన సంఘం జిల్లాఅధ్యక్షులు పులి సంతోష్ కుమార్,కొండరెడ్లసంఘం అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి, ఆదివాసి సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ వేటకాని మల్లయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు పాయం లక్ష్మణ్,ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసిసంఘాల నాయకులు వీర్ల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు వేటకాని సూరిబాబు,కొట్టి ముత్యాలరావు,కులపెద్ద వేటకానిరాములు,నేటిసత్యనారాయణ,సోది వెంకట్,బంధం శ్రావణ్,సోంది విశ్వనాథ్,మోసం సంజీవరావు,తదితరులు పాల్గొన్నారు.



## ఛలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : ధర్ముల



**వేలేరుపాడు : 27 జూలై వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** వేలేరుపాడు మండలం కొత్తూరు గ్రామంలో ఛలో ఐటిడిఏ కార్యక్రమని ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి ధర్ముల రమేష్ స్థానిక గిరిజనులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవో తెస్తామని అన్న హామీని అమలు చేయాలని,1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ మరియు రక్షించాలని,అటవీ హక్కుల చట్టం 2006 చట్ట ప్రకారం ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఈ నెల 29 న ఐటీడీఏ కే ఆర్ పురంలో జరగ నున్న కార్యక్రమాన్ని ఆదివాసీలందరు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు,మన చట్టాలు,మన హక్కులు మన భవిష్యత్తు ప్రమాదం లో పడుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఈ పోరాటం లో అధిక సంఖ్యలో పాల్గొనాలని కొత్తూరు, నార్లవరం, తూర్పుమెట్ట తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.

## భారత దేశానికి సాంకేతిక పరిజ్ఞానం అందించిన గొప్పశాస్త్రవేత్త అబ్దుల్ కలాం!..

**అబ్దుల్ కలాం స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి!..**



**వి.ఆర్.పురం,జులై27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**భారత దేశానికి శాస్త్ర,సాంకేతికంగా ఎన్నో విజయాలు అబ్దుల్ కలాం,సాధించారని,అబ్దుల్ కలాం,స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి,స్పష్టం చేశారు.సోమవారం అబ్దుల్ కలాం,స్కూల్లో స్వర్గీయ అబ్దుల్ కలాం,కు ఘనంగా నివాళు లర్పించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి, మాట్లాడుతూ, ఏ.పి.జె అబ్దుల్ కలాం,2015 జులై 27 న భారత దేశపు11వ రాష్ట్రప్రతిగా ఉన్నారన్నారు. తమిళనాడులోని,రామేశ్వరంలో ఒకసా ధారణ కుటుంబంలో1931 అక్టోబర్15నపుట్టి, ఎన్నో కష్టాలనుఎదిరించి,భారతదేశానికి అత్యున్నతసే వలందిం చారని, స్పష్టంచేశారు. భారతరత్న,మాజీ రాష్ట్ర పతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం,దేశాని కిశాస్త్ర,సాంే కతిక పరంగా,ఎంతో పరిజ్ఞానాన్ని,అందించిన అబ్దుల్ కలాం,ఎన్నో విజయాలను అందించారని ఆధునికభారతదేశపు గొప్ప జాతినిర్మాతలలో ఏ.పీ.జే ఒకరని దేశానికి శాస్త్ర,సాం కేతికపరమైన ఎన్నో విజయాలను అందించి, మిస్సైల్ మ్యాన్గా గుర్తింపు పొంది, తననిరా డంబరత, నిజాయితీ,మానవతా దృక్పథం వంటి విశిష్టలక్షణాలతో ప్రజల రాష్ట్రపతిగా కలాం పిలువబడ్డారని కోనియాడారు.ఆయన భారతక్షిపణి మానవుడు,ఇస్రో, డీ.ఆర్. డీ.ఓ,ద్వారా భారతదేశ అంతరిక్ష,రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసినప్రముఖ శాస్త్రవేత్త, భారతదేశ11వరాష్ట్రపతి,స్ఫూర్తిదాయకమైనఉపాధ్యాయుడు,ఆధునిక భారతదేశపు గొప్పజాతి నిర్మాతలలోఒకరు అంటూఆమెచెప్పారు.అనంతరంవిద్యార్థులు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం,చిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,లహరి,అశ్విని, సుధారాణి,భవాని,కనక, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు అధికారులకు కలెక్టర్ ఆదేశం

**బాపట్ల జూలై 27 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించి అర్జీదారులకు సంతృప్తికరమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 182 అర్జీలు నమోదయ్యాయి. నడవలేని దివ్యాంగుల వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అర్జీలు స్వీకరించడం విశేషంగా నిలిచింది. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన వాటిని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా, పునరావృతం కాకుండా చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, కేఆర్ఆర్సీ ఉప కలెక్టర్ లవన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

**బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నదానం**

**ఎటపాక, జూలై 27 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శివాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పవిత్ర సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడకు చెందిన శ్రావణి--బాలకృష్ణ దంపతులు, మైలవరానికి చెందిన జెసిబి తిరుపతిరావు దాతలుగా వ్యవహరించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వారి సేవాభావాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులు, దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి భక్తులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ



కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులనిర్లక్ష్యంతో చెరువులో నీళ్లు వృథాగా పోతున్నాయిరైతుల ఆవేదన, ఆందోళన

**డోన్ ప్రజా జ్యోతిజూలై 27** నంద్యాల జిల్లా డోన్ మండలంలోనిఅబ్బిరెడ్డిపల్లె చెరువులో వృథాగా పోతున్న సాగునీరు. అధికారుల నిర్లక్ష్యంతో 3,200ఎకరాల ఆయకట్టు నీటి వృథాను రికట్టాలని అధికారులను వేడుకుంటున్న రైతులు. చెరువులో నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ చెరువు పరిధిలో కటనాయన పల్లె ,దొరపల్లి మల్లెంపల్లి లక్ష్మంపల్లి, వెంకటాపురం ఉడుములపాడు, అబ్బిరెడ్డిపల్లె,మొదలగు గ్రామాలు ఈ చెరువు పైన ఆధారపడి రైతులు జీవిస్తున్నారు,ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు వరి పంట సాగుకు ఎంతో అవసరముఉన్న సమయంలో, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు వృథాగా బయటకు పోతుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. చెరువులోని నీరు వృథాగా పోతున్న విషయాన్ని ఎన్నిసార్లుసంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు సాగునీరు అందించాల్సిన సమయంలో, విలువైన నీరు ఇలా వృథాగా పోవడం వల్ల భవిష్యత్తులో పంటలకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో చెరువులోని నీటిని సక్రమంగా వినియోగించాల్సిన అవసరం ఉందని రైతులు చెప్పుకొచ్చారు.నీటి వృథాను వెంటనే అరికట్టకపోతే వేలాది ఎకరాల పంటలకు ఇబ్బందులు వచ్చి బీడుభూమి పెట్టుకోవలసిన అవసరం వస్తుందని, రైతులు బాధపడుతున్నారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు వెంటనే అబ్బిరెడ్డిపల్లె చెరువును పరిశీలించి, నీరు వృథాగా పోతున్న కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. 3,200,ఎకరాల ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి






నీరు నిల్వ ఉంచేమార్గం చేయాలనితక్షణమే చర్యలు తీసుకోవాలని, చెరువు పైన ఆధారపడి జీవిస్తున్న ప్రతి రైతు బాధతో తెలిపారు,

# ఒకవైపు 1/70 చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు

**-- మరోవైపు ఆదివాసులపై గిరిజనేతరుల దాడులు:ఆదివాసులకు రక్షణ ఎక్కడ**

**-- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాబు బొర్రయ్య**

**కూనవరం జులై 27 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా ఎటపాక మండలంలో 2010 నుండి ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ 2ఏ భూమిపై గిరిజనేతరులు అక్రమంగా జోక్యం చేసుకుని ఆదివాసులపై దాడికి పాల్పడడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఈ ఘటనను ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ఒకవైపు పాలక ప్రభుత్వాలు షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసుల భూములను రక్షించే 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తుండగా, మరోవైపు గిరిజనేతరులు ఆదివాసులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసులకు రక్షణ ఎక్కడ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.పేసా చట్టం, ఐదవ షెడ్యూల్ రాజ్యాంగ పరిరక్షణలు అమల్లో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా గిరిజనేతరులు ఆదివాసుల భూములపై హక్కులు ఉన్నట్లుగా వ్యవహరించడం చట్టవిరుద్ధం. ప్రభుత్వ 2ఏ భూమిపై గిరిజనేతరులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లేదు.ఈ దాడిలో గాయపడిన ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించి, పూర్తి రక్షణ కల్పించాలి. అలాగే దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద వెంటనే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి.షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసుల రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. భూములు, జీవన హక్కులు, గౌరవాన్ని రక్షించడంలో ప్రభుత్వం విఫలమైతే ఆదివాసి గిరిజన సంఘం ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని ఆదివాసి గిరిజన సంఘంగా హెచ్చరించారు.



# మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి 14వ వర్ధంతి





**మచ్చలేని నాయకుడిగా అహర్నిశలు కృషి చేసిన**


**ఎమ్మిగనూరు, 27(ప్రజాజ్యోతి ):** మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నా తండ్రి దివంగత బీవీ మోహన్ రెడ్డి గారి 14వ వర్ధంతి సందర్భంగా మా స్వగ్రామమైన ఉలిందకొండలోని స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి గారి ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించానరు.అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించిన స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి గారి వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నా ప్రతి ఒక్కరికి నా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, మండల నాయకులు మాచాపురం కాసిం వలి, పట్టణ వార్డు మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో మోడెమ్ వంశికి స్ట్రాంగ్ మెన్ టైటిల్



**ఎటపాక, జూలై 27 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లో ఈ నెల 25, 26 తేదీల్లో యాదవ్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున పాల్గొన్న మోడెమ్ వంశి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్ట్రాంగ్ మెన్ టైటిల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్ట్రాంగ్ మెన్ టైటిల్‌కు రూ.1 లక్ష నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా తన విభాగంలో ప్రథమ స్థానం సాధించినందుకు మరో రూ.25 వేల నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ విజయంతో మోడెమ్ వంశి వచ్చే నెల ఆగస్టులో దక్షిణాఫ్రికాలోని సన్ సిటీలో జరగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. మల్లేష్, తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, ట్రెజరర్ మహంతి వెంకటకృష్ణాజీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

## అక్రమంగా ఆక్రమించిన భూమిని తిరిగి అప్పగించాలి: జాయింట్ కలెక్టర్‌కు బాధితురాలి వినతి




**కూనవరం, జూలై 27 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం జగ్గవరం గ్రామానికి చెందిన సవలం రాజమ్మ తమ కుటుంబానికి చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వ్యక్తి నుంచి తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని రంపచోడవరం జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాజమ్మ తెలిపిన వివరాల ప్రకారం, పైడిగూడెం గ్రామంలోని 23 ఎంసీ సర్వేలో తమ తండ్రి మడకం కనకయ్యకు చెందిన 7 ఎకరాల పోడు భూమిని పొడియం అప్పారావు జామాయిల్ తోట వేసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. భూమి గురించి ప్రశ్నిస్తే “నీ దిక్కున్న చోట చెప్పుకో” అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు గతంలో పంచిన భూ ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని పరిశీలించి తమ భూమిని తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

## రాష్ట్రప్రభుత్వం చంచలన నిర్ణయం!..

**పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో!..**

**తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు!..**

**జనసేనపార్టీమండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం,జులై 27(ప్రజాజ్యోతిప్రతినిధి)** పస్తుత వర్షాభావపరిస్థితులనేపథ్యంలో రాష్ట్రప్ర భుత్వం చంచలన నిర్ణయంతీసుకుందని, పౌరసరఫరాలశాఖ ద్వారా,సామాన్యుడికి కూటమిప్ర భుత్వంఅండగా నిలుస్తూ,బీ.పీ.టీ.సూపర్ ఫైన్ బియ్యం,కేజీ.52,రూపాయలకే గ్రేడ్-1 పచ్చిబియ్యం కేజీ 50 రూపాయలకు,అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,వివరించారు. మంగళవారం, ఆయన ప్రజాజ్యోతి ప్రతినిదితో మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకోవడం, ఊరటనిస్తుందని పేర్కొన్నారు.ఆగస్టు1నుంచి ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,తీసుకున్ననిర్ణయాన్ని ఆయనకొనియాడారు.ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,పెరుగుతున్న బియ్యం ధరలనుంచి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేలాకూటమి ప్రభుత్వంతీసుకున్న ఈనిర్ణయం అభినందనీయం, అద్భుతమని సూచించారు. ప్రజలఆర్థిక భారాన్నితగ్గించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాననిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థిని శివాని ఆత్మహత్య పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి

**ఏలూరు : జూలై 27**





**ఏలూరు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )**పోలవరం జిల్లా ఈర్లపల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్య పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అక్కడి నుంచే మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. జూలై 24న రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ధైర్యంగా మాట్లాడి తన ప్రసంగంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో సహా సభలో అందరిని ఆకట్టుకున్న శివాని ఆత్మహత్య చేసుకున్న వార్త తనను ఎంతో ఆవేదనకు గురిచేసిందని ఎంపీ పేర్కొన్నారు. జీవితం ఎంతో విలువైనదని, ఎన్ని సమస్యలు, కష్టాలు వచ్చినా విద్యార్థులు, యువత ధైర్యంగా నిలబడాలని, ఒత్తిడికి, నిరాశ, నిస్పృహలకులోనై ప్రాణాలు తీసుకోరాదని ఎంపీ కోరారు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందన్న ఎంపీ, విద్యార్థి దశ నుంచే పిల్లల్లో మనో ధైర్యం పెరిగేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కోరారు. శివాని ఆత్మహత్యకు కుటుంబ సమస్యలే కారణమని వార్తలు వచ్చినప్పటికీ, సమగ్రంగా దర్యాప్తు చేయాలని పోలీసులను కోరినట్లు ఎంపీ తన ప్రకటనలో తెలిపారు.

# మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ!

**డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం**

**డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి**

**-- వైఎస్ఆర్‌సిపి చెన్నూరు మండల యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఎచీ.శివ కిరణ్ రెడ్డి**

రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ భారీ అవకతవకలకు నిలయంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కూటమి ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలని శివ కిరణ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలులో వైఫల్యంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మెగా డీఎస్సీ అంటూ మెగా స్కాం**

ఎన్నికల సమయంలో "తొలి సంతకం డీఎస్సీపైనే" అంటూ గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే డీఎస్సీని అవినీతి, అక్రమాలకు వేదికగా మార్చిందని ఆయన ఆరోపించారు.ఐస్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ విద్యార్థులను పక్కనబెట్టి, అర్హతలకు తూట్లు పొడుస్తూ ఉద్యోగాల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని విమర్శించారు. తమకు అనుకూలంగా ప్రత్యేక జీవోలు తీసుకొచ్చి, పని పూర్తయ్యాక వాటిని రద్దు చేయడం ప్రభుత్వ దురుద్దేశానికి నిదర్శనమన్నారు. మెరిట్‌ను చంపి... మనీని రాజుగా చేసిన ఈ డీఎస్సీ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వైఎస్ఆర్‌సిపి పోరాటం కొనసాగుతుంది" అని శివ కిరణ్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా స్తంభించింది**

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పూర్తిగా స్తంభించడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగి, ప్రతి విద్యార్థి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు.




**జూలై 28న జరిగే నిరసన ర్యాలీని విజయవంతం చేయండి**

డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై జూలై 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన ర్యాలీలో ప్రతి నిరుద్యోగ యువకుడు, ప్రతి విద్యార్థి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శివ కిరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# గొల్లప్రోలులో జల దోపిడీ: కబ్జాకోరల్లో ఇరిగేషన్ కాలువ.. 25 అడుగుల కాలువను 4 అడుగులకు నొక్కేశారు!







**గాంధీనగర్‌కు ముంపు : వరద వస్తే జలసమాధి కానున్న ఇళ్లు.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ పరిధి ప్రత్తిపాడు రోడ్డులో భారీ వెడల్పు గల ఇరిగేషన్ కాలువ ఆక్రమణకు గురైన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక బైపాస్ రోడ్డు నుండి సూర్యుడు చెరువు వరకు గల సుమారు 25 అడుగుల వెడల్పు ఉన్న ఎంతో విలువైన పంట కాలువ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డగోలుగా ఆక్రమించుకున్నారు.గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ ఇరిగేషన్ కాలువ ద్వారా ఏలేరు నీటిని సూర్యుడు చెరువు గర్భంలోకి మళ్లించి ప్రజలకు త్రాగునీటిగా అందించేవారు.25 అడుగులకు పైగా ఎంతో వెడల్పుగా ఉండాల్సిన ఈ కాలువను అక్రమార్కులు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ లు, భవనాలు నిర్మించుకొని ఏకంగా నాలుగు అడుగులకు కుదించేశారు. కోట్లాది రూపాయల విలువ గల కాలవ గర్భాన్ని ఆక్రమించుకొని కట్టడాలు నిర్మిస్తున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిర్మాణాల జోరు..అధికారుల బేఖాతరు**

ఆక్రమణదారులు కాలువను పూడ్చివేయడమే కాకుండా కాలువ స్థలంలో భారీ భవనాలు,షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించారు. ఇంత జరుగుతున్నా నీటిపారుదల శాఖ అధికారులు గానీ,స్థానిక మున్సిపల్,టౌన్ ప్లానింగ్ యంత్రాంగం గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కాలువ కబ్జా యదేచ్ఛగా సాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకా కుండా, ఈ కాలువ సమీపంలో ఉన్న సుమారు అర ఎకరంకు పైగా విలువైన ఇరిగేషన్ భూమిని కూడా కబ్జాదారులు గుప్పిట్లోకి తీసుకొని సాగు చేసుకుం టున్నారు.ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించు కోకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**గాంధీనగర్ కు ముంపు**

పంట కాలువ ఆక్రమణ కారణంగా భవిష్యత్తులో భారీగా వరదలు వస్తే కాలువ ద్వారా నీరు ముందుకు పోయే మార్గం లేకుండా పోయింది. ఈ ఆక్రమణల వల్ల కాలువ చిన్నది కావడంతో వరద నీరంతా వెనక్కి తన్ని, గాంధీనగర్ ప్రాంతం మొత్తం పూర్తిగా ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూమి,ఇరిగేషన్ కాలువ కళ్లముందే ఆక్రమణకు గురవుతుంటే అధికారులు మౌనంగా ఉండడం మౌనంగా ఉండడం పై పలువురు మండిపడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి కాలువ ఆక్రమణను తొలగించాలని అలాగే ప్రభుత్వ భూమిని, ఇరిగేషన్ కాలువను కాపాడాలని గొల్లప్రోలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గొల్లప్రోలు నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు





**జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అధికారి సేవలు పట్టణానికి ఒక వరం బిజెపి పట్టణ అధ్యక్షుడు మధు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి)** గొల్లప్రోలు పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివిజ సంపతి సోమవారం స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి, స్థానిక సమస్యలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. నూతన కమిషనర్ దివిజ సంపతి ప్రభుత్వ పాలనలో, ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి రంగాలలో విస్తృతమైన అనుభవం ఉంది. గతంలో ఆమె వైఎస్ఆర్ కడప జిల్లాలో బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గా విశేష సేవలు అందించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆమెకున్న ఈ సుదీర్ఘ అనుభవం గొల్లప్రోలు పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది. అయితే గతంలో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రఖ్యాత 'ఇర్మా' సంస్థ నిర్వహించిన ప్రతిష్టాత్మక 'లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్'కు ఆమె ఎంపిక కావడం విశేషం. ఈ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో విజయవంతంగా అమలువుతున్న అత్యుత్తమ పాలనా విధానాలపై ఆమె లోతుగా అధ్యయనం చేశారు. ఈ శిక్షణలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ లీడర్‌షిప్ నైపుణ్యాలు ప్రదర్శించి, ఉన్నతాధికారుల మరియు కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకున్నారు. అటువంటి సృజనాత్మక, సమర్థవంతమైన అధికారి గొల్లప్రోలుకు రావడం వల్ల పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దగలరని బిజెపి నాయకులు కొనియాడారు. అనంతరం కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ.. పట్టణంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రగతి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పట్టణంలో తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ , డ్రైనేజీ వ్యవస్థల పునరుద్ధరణ,పారిశుధ్యం మెరుగుపరచడం, చూడటమే తన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, పారదర్శక పాలన అందిస్తానని ఆమె తెలిపారు. కమిషనర్ స్పందన పట్ల బీజేపీ పట్టణ అధ్యక్షుడు మధు పూర్తి సానుకూలత వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి విజన్ ఉన్న నూతన కమిషనర్ నాయకత్వంలో గొల్లప్రోలు పురపాలక సంఘం సరికొత్త మైలురాళ్లను అందుకుంటుందని, పట్టణం సర్వాంగ సుందరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ,జిల్లా కార్యవర్గ సభ్యులు మలిరెడి నారాయణరావు, కర్రీ సత్యనారాయణ, తదితర స్థానిక బీజేపీ ముఖ్య నేతలు, పాల్గొన్నారు.

## యంగ్ డెమోక్రాట్స్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా అలిగనూర్ అబ్రార్ నియామకం

ఘనంగా సన్మానించిన నాయకులు




**హోళగుంద,జూలై 27, ప్రజా జ్యోతి న్యూస్ –** యంగ్ డెమోక్రాట్స్ యువజన నిర్వహణ కమిటీ కర్నూలు జిల్లా కౌన్సిల్‌ను తాజాగా ప్రకటించింది. ఇందులో భాగంగా ఆలూరు తాలూకా హోళగుంద గ్రామానికి చెందిన అలిగనూర్ అబ్రార్‌ను కర్నూలు జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఎస్‌డీపీఐ నాయకులు అలిగనూర్ అబ్రార్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల పార్టీ నాయకులు, యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్‌డీపీఐ నాయకులు మాట్లాడుతూ, అలిగనూర్ అబ్రార్ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని, సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అలిగనూర్ అబ్రార్‌కు అభినందనలు తెలిపారు.

## హేక్టగుడ రచ్చబండ ప్రారం ప్రారంభోత్సవ కార్యక్రమంవివాదం.

అనంతగిరి మండల పరిషత్ సూపర్ డెంట్

కివినతిపత్రం సమర్పించిన జనసేన నాయకులు.



**అనంతగిరి మండలం జూలై 27.** ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. జూలై 27. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువశోభ పంచాయతీ. హేక్టగుడ గ్రామంలో లో మిత్రపక్షాలకు కనీస సమాచారం లేకుండా రచ్చబండ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించిన ఉదంతంపై జనసేన పార్టీ తమ నిరసనను మరింత ఉధృతం చేసింది. ఈ వ్యవహారంలో జరిగిన నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర క్షేత్రస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ అనంతగిరి మండల జనసేన పార్టీ నాయకులు సోమవారం నాడు మండల మండల పరిషత్ కార్యాలయ సూపర్ డెంట్ కి వినతిపత్రం అందజేశారు. రచ్చబండ ప్రారంభోత్సవంలో పారదర్శకత లోపించిందని, నిధుల వినియోగంలో నిజాలను దాచిపెట్టేందుకే మిత్రపక్షాలకు సమాచారం ఇవ్వకుండా తెరచాటుగా కార్యక్రమాన్ని నిర్వహించారని జనసేన నాయకులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా ధనంతో జరిగే కార్యక్రమాలను ఏకపక్షంగా నిర్వహించడం కూటమి ధర్మానికి విరుద్ధమ నిస్పష్టం చేశారు. అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన కార్యక్రమంలో అనంతగిరి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి, కార్యదర్శి లక్ష్మణ్, ముఖ్య నాయకులు బొంజు బాబు, రామరాజు, జమ్మరావు, మరియు చిన్న మధు తదితరులు ఉన్నారు.

## పాయం సుబ్బారావు కలత చెందకు!..

ధైర్యంగా ఉండు!..

అవసరమైతే పెద్ద ఆసుపత్రిలో వైద్యం నేనే స్వయంగా చేయిస్తా!..

ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే!..

తెలుగుదేశం అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..



**వి.ఆర్.పురం,జులై27(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రతీకార్యకర్తవిషయంలో,యోగక్షేమాలు తెలుకోవడం,అండగా నిలిచి సహాయ సహకారాలు, అందించడంలో,రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిర్యాల శిరీషా దేవి,ముందే ఉంటారని,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,స్పష్టంచేశారు.సోమవారం, పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి,పంచాయతీ ఉమ్మడివరం గ్రామం బూత్ నెంబర్ 382 బూత్ కన్వీనర్ పాయం సుబ్బారావు,గత కొన్ని రోజులుగా డెంగీ జ్వరంతో బాధ పడుతున్నవిషయం తెలుసుకున్న,రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు,రాష్ట్రఎస్టీసంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీషాదేవి,మండల ప్రెసిడెంట్ బొర్రా నరేష్ కుమార్,శరవాణి ద్వారా ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని పరామర్శించడం జరిగింది.ఈసందర్భంగా ఫోన్ ద్వారా మాట్లాడుతూ,ధైర్యంగా మందులు వాడాలని, సూచించారు. కలత చెందకు అవసరమైతే పెద్ద ఆసుపత్రిలో చికిత్స చేయిస్తానని భరోసాఇచ్చారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్,వాణిజ్య విభాగ అధ్యక్షుడు బీరక సూర్య ప్రకాష్ రావు,వడ్డిగూడెం శివాలయం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి పాయం భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, కో కన్వీనర్ బంధం శ్రీను,తదితరులు పరామర్శించారు.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ సందర్భంగా రామభద్రపురం పరిశీలకుడిగా పర్వత సురేష్ బాధ్యతలు.

బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనాతో సమీక్ష..





**శంఖవరం: జులై 27 (ప్రజాజ్యోతి న్యూస్)** విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 1న విచ్చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు జన సమీకరణ, , రవాణా తదితర ఏర్పాట్లపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పర్వత సురేష్ ప్రత్యేక దృష్టి సారించారు. బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండలానికి పరిశీలకుడిగా పార్టీ అధిష్ఠానం పర్వత సురేష్‌ను నియమించడంతో ఆయన వెంటనే స్థానిక నాయకులతో సమావేశమై కార్యక్రమ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. అనంతరం బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయనాతో కలిసి ప్రజల రాకపోక మార్గాలు, తాగునీటి వసతులు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పర్యాటకం, పరిశ్రమలు, వాణిజ్య రంగాలకు ఊతమిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల రవాణాకు ప్రత్యేక బస్సులు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, విశ్రాంతి ప్రాంతాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల వారీగా కార్యకర్తల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి జన సమీకరణ బాధ్యతలను అప్పగించినట్లు వెల్లడిం చారు.

## కౌతాళంలో గురుకుల హాస్టల్ ని ఏర్పాటు చేయాలి... ఏబీవీపీ







**కౌతాళం జులై 27 ప్రజా జ్యోతి** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యం లో మంత్రాలయం బాగ్ కన్వీనర్ శివాజీ మరియు కౌతాళం కన్వీనర్ ఎంకన్న అలాగే అలాగే,అఖిల భారతీయ విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గురుబసవరాజ్ మరియు మండల అధ్యక్షులు సాయివర్మ మరియు విద్యార్థులు మాట్లాడుతూ కౌతాళం మండల కేంద్రంలో గురుకుల హాస్టల్ ను ఏర్పాటు చేయాలని సోమవారం రోజున మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డికి మరియు కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు అన్నకి వినతి పత్రం అందజేయడం జరిగింది.గురుకుల హాస్టల్ ను ఏర్పాటు చేయకపోతే విద్యార్థులతో కలిసి బారి ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏబీవీపీ మరియు ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాం. రాఘవేంద్ర రెడ్డి మరియు సురేష్ నాయుడు స్పందిస్తూ గురుకుల హాస్టల్ ను కౌతాళం మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ( ఆర్ఎస్ఎస్) మరియు కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ద

## మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన -నందవరం టిడిపి నాయకులు



**నందవరం, జులై 27(ప్రజా జ్యోతి):** ఎమ్మిగనూరు నియోజవర్గ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి దివంగత బీవీ మోహన్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా నందవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఖాసిం వలి, పెద్దకొత్తిలి సోమన్న, మిట్ట సోమాపురం వీరేష్, కనకవీడు డబ్బాయి ఈరన్న, హాల హరివి ఎర్రన్న పలువురు నాయకులు మాజీ మంత్రి స్వగ్రామం ఉలింత కొండ లో ఆయన స్మారక గట్టు దగ్గర,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాసిం వలి మాట్లాడుతూ, ఎమ్మిగనూరు అభివృద్ధికి విశేష కృషి చేసిన నాయకుడు బీవీ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఆయన సేవల కారణంగానే ఎమ్మిగనూరుకు "బీవీ గడ్డ" అనే గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన మచ్చలేని నాయకుడిగా బీవీ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అలాగే, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము కూడా అదే బాటలో పనిచేస్తామని ఖాసిం వలి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్చార్జి గుమ్ములూరు నారాయణ స్వామి



గుంతకల్లు జులై 27 (ప్రజా జ్యోతి): గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలో మరియు గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ రెండో వార్డు నందు సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కసాపురం లోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్డీఏ కూటమి రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి కరపత్రాలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ఆశీర్వాదం తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను, వివరించి, ప్రజల సమస్యల ను అభిప్రాయాలను తెలు సుకొని వాటిని పరిష్కారా నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభు త్వం దేశంలోనే అత్యుత్తమ సంక్షేమ పాలన అందిస్తోం దని ఆయన పేర్కొన్నారు. "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ:13,000, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, "అన్నదాత సుఖీభవ" ద్వారా రైతులకు రూ: 20,000 పెట్టుబడి సాయం, ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ:4,000, వికలాంగులకు రూ:6,000, మంచానికే పరిమితమైన వారికి రూ:15,000, డయా లసిస్ బాధితులకు రూ:10,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభు త్వం భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమల స్థాప నకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. విద్యారంగంలో సర్వేపల్లి రాధాకృష్ణ మిషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమం, అభివృ ద్ధిని వివరించాలని సూచిం చారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కసాపురం గ్రామ నాయకులు, గుంతక ల్లు 2వ వార్డు కౌన్సిలర్ మెహరున్నీసా బేగం, వార్డు ఇన్చార్జ్ సాయిప్రసాద్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం: పజ్జూరు విజయ్ కుమార్







**జి.కొండూరు :(జూలై, 27,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**దరాష్ట్ర తెలుగుదేశం పార్టీ, మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం జి.కొండూరు గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను వివరించారు. ఈ సందర్భంగా పజ్జూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. సూపర్-6 హామీలు, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో వేలాది ఉద్యోగాలు సృష్టించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను వైఎస్సార్‌సీపీ నాయకులు హేళన చేయడం దురదృష్టకరమని, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్పై నిరాధార ఆరోపణలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. రాజధాని అంశంపై వైఎస్సార్‌సీపీ నాయకులు తరచూ మాట మారుస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని, గత ఐదేళ్లలో సాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, జిల్లా కార్యదర్శి పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), పీఏసీఎస్ అధ్యక్షులు పజ్జూరు శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచలు నరసింహారావు, గ్రామ పార్టీ కార్యదర్శి బడుగు రమేష్, ఉయ్యూరు చంద్రశేఖర్, దాసరి హనుమంతరావు, ఆర్.ఆర్. సూరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు బాదినేని సీతారామరాజు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), క్లస్టర్ ఇన్‌చార్జి పజ్జూరు శ్రీనివాసరావు, మండాది కోటేశ్వరరావు, కందుల విశ్వకుమార్, బేతపూడి ఏసు, చనమోలు బాబు, వేల్పుల నాగరత్నం, చందా సుబ్బారావు, దొండపాటి కాంతారావు, బేతపూడి చిన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి

వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వై. నైరుతి రెడ్డి డిమాండ్.



**గుంతకల్లు జులై 27 (ప్రజా జ్యోతి):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్లు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ వై. వెంకట్రామిరెడ్డి సూచనల తో విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో వైవీర్ క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి అధ్యక్షతన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేసిన పోరాటాల నేపథ్యంలో నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయా న్ని గుర్తు చేశారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో అవకత వకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆ వ్యవహారంపై పూర్తి నైతిక బాధ్యత వహి స్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో యువతకు హామీ ఇచ్చిన నెలకు రూ:3,000 నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, అలాగే విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యా దీవెన బకా యిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 28వ తేదీన అనంతపురంలో విద్యార్థి, యువజన విభాగా ల ఆధ్వర్యంలో నిర్వహించ నున్న నిరసన ర్యాలీలో విద్యార్థులు, నిరుద్యోగ యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల నాయకులు,పార్టీ పట్టణ, మండల అధ్యక్షు లు, వివిధ అనుబంధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు, మహిళా, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జు లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయని కూటమిప్రభుత్వం!..



**వి.ఆర్.పురం,జులై27(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఇచ్చిన హామీలనుకూటమి ప్రభుత్వం,నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,మండల కమిటీ విమర్శించింది. సోమవారం,మాదిరెడ్డి సత్తిబాబు,మండలకమిటీ సమావేశంఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా,మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ,అర్హులైన వితంతువులకు,వృద్ధులకు,వికలాంగులకు,ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు, కొత్తపెన్షన్లుకోసం ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నా,కూటమిప్రభుత్వం,ఏమాత్రంపట్టించుకోకుం డా మభ్యపెడుతుందని ఆరోపించారు.కూటమిప్రభుత్వం అధికారంలోకివచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు అర్హులైన పేదలకు ఒక్కకొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని,విమర్శించారు. కొత్తవిఇవ్వకపోగా గతంలోఉన్న సుమారు రెండు నుంచి మూడు లక్షలమంది వృద్ధులు, దివ్యాంగులు,పెన్షన్లను ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని మండిపడ్డారు.అర్హుల గుర్తింపు పేరుతోఅధికారులుచేపట్టిన, వెరిఫికేషన్ ప్రక్రియ,దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు మాన సిక శోభను మిగి ల్చిం దని తెలిపారు. ఎన్నికలకు ముందుఇచ్చిన హామీ లుఅధికారంలోకి వచ్చిన తర్వాత ఏఒక్క కొత్తపెన్షన్ మంజూరు చేయలేదని అలాగే ఎన్నికలముందు వాగ్దానంచేసిన 50 సంవత్సరాల నుండి ప్రతి వారికి పెన్షన్లు ఇస్తామని, చెప్పారని,నిజం కథాని ప్రశ్నించారు.అలాగే 18 సంవత్సరాల నుండిన ప్రతి మహిళకు నెలకు 1500/- రూపాయలు ఇస్తామని అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిఇస్తామని హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని వారు ఆరోపించారు.గతంలో వచ్చినవరదల్లోవరదబాధితులకు ప్రతికుటుంబానికి మూడు వేలరూపాయలు ఇస్తామని ప్రభుత్వంహామీఇచ్చి సంవత్సరం కావస్తున్న ఇంతవరకువరద డబ్బులు ఇవ్వలేదని వారు ఎద్దేవా చేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడి వరద డబ్బులు ఇవ్వాలని,కోరారు ఈసమావేశంలో వై.కా.పా,నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలక్రిష్ణ,(బాలు)బొడ్డు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు... సబ్ కోటా ఇవ్వాల్సిందే

**- 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీ.సి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**- 11 శాతం ఉప కోటా కేటాయించాలి- వెనుకబడిన తరగతుల మహిళా సాధికారతకు తోడ్పడాలి- జిల్లా కలెక్టర్ కు మెమొరాండం సమర్పించిన ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాడాన కృష్ణారావు**



**శ్రీకాకుళం, ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మహానాడు లో పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా పార్టీ పరంగా చట్ట సభలలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు మొట్టమొదటిసారిగా 2029 నుండి ఏ.పిలో అమలు జరుపుతామన్న చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించడం శుభపరిణామని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయకులు బాడాన కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు మహిళా లోకం తరుపున ధన్యవాదాలు తెలుపుతూ ఆ 33 శాతం రిజర్వేషన్లలో బీసీ ల వాటా తేల్చాలని , ఈ మేరకు గ్రీవెన్స్ డే సందర్భంగా 33 శాతం చట్టసభల మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళకు సబ్ కోటా కేటాయించేలా ప్రభుత్వానికి సిఫారస్ చేయాల్సిందిగా కలెక్టర్ కు మెమొరాండం సమర్పించి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 నుండి మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళా ఉప కోటా తేల్చకపోవడంతో ఈ 30 ఏళ్ల పాటు కేంద్రపాలకులు బిల్లును అటకెక్కించారన్నారు. నాటి నుండి నేటి వరకు బీసీ మహిళల సబ్ కోటా కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు అన్ని ఓ.బి.సి సంఘాలు ,మహిళా సంఘాలు ఉద్యమించాయన్నారు. ఎట్టకేలకు 2023 లో 33 శాతం చట్టసభలలో మహిళా రిజర్వేషన్లు బిల్లు చట్టం చేశారే గాని , ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా ఓబీసీ మహిళల సంగతి తేల్చలేదన్నారు. 33 శాతం రిజర్వేషన్ ఒక పెద్ద నిర్ణయమని ,ఆ రిజర్వేషన్లలో సామాజిక న్యాయం ప్రతిబింబించాలంటే బీసీ మహిళలకు సబ్ కోటా అత్యంత అవసరమని తెలిపారు. బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు జరపడం ఆమోద యోగ్యం కాదన్నారు. ఎన్నో ఏళ్లుగా అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకకు నెట్టబడ్డ బీసీ మహిళలు,పెత్తందారి మహిళలతో ఎన్నికలలో పోటీపడి చట్టసభలలో అడుగు పెట్టడం అసాధ్యమన్నారు. బలమైన వర్గాల మహిళలకు అవసరమైన వనరులు , మద్దతు ,వ్యవస్థాపక బలం అందుబాటులో ఉంటాయని కానీ బీసీ మహిళలు.మాత్రం.ఆర్థిక వనరుల కొరత , సామాజిక అడ్డంకులు , రాజకీయాల పరిచయాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు రావాల్సి వస్తుందని ,రిజర్వేషన్ ఉన్న ఆ రిజర్వేషన్ ను వినియోగించుకునే అవసరమైన వనరులు లేకపోతే నిరుపయోగం అవుతుందన్నారు. అందుకే మహిళా రిజర్వేషన్లలో బీసీ లకు సబ్ కోటా ఇవ్వాలన్నారు. మొత్తం జనాభాలో సగానికి పైగా ఉండే మహిళలకు చట్టసభలలో33 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్నట్లే ,మళ్లీ మొత్తం జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లలో 3 వ వంతు అనగా 11 శాతం ఉప కోటా కేటాయించి వెనకబడిన తరగతుల మహిళా సాధికారతకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అధ్యక్షులు కె రమణమూర్తి , ఉపాధ్యక్షులు ఆలుగురు వినయ్ కుమార్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కె రాజారావు , పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటి ఆప్యాయతతో పిలుస్తుంది... మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్ర





**:-ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయా..జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య**
**:-నేడు తమ దృష్టికి వచ్చిన సమస్యలను తప్పక పరిష్కరిస్తాం...మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు,యువ నాయకులు రాకేష్ రెడ్డి**
**:-కౌతాళం మండలం మెలిగనూరు గ్రామం నందు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం..**

**కౌతాళం,జులై 27 ప్రజా జ్యోతి** సోమవారం రోజున కౌతాళం మండలం నందు మెలిగనూరు గ్రామం నందు కూటమి పార్టీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు అధ్యక్షతన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం రోజున తుంగభద్ర నది తీరాన ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమన్ని ప్రారంభం చేస్తూ గ్రామం నందు ప్రతి కుటుంబ సభ్యుడిని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ లబ్ధిని గ్రామ అభివృద్ధికి అందిస్తున్న ప్రగతిని వివరిస్తూ,మరిన్ని సమస్యలను అడిగి తెలుసుకొని త్వరగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమములో క్లస్టర్ యూనిట్ ఇంచార్జీలు అడివప్ప గౌడ్, వెంకటపతిరాజు,చంద్రన్న, తిక్కయ్య,నాగేశ్వర రావు,బసవరాజు నభిసాబ్, అంబరేష్,యువ నాయకులు సతీష్ నాయుడు, రామలింగ,బోయ మారెప్ప, కురువ వీరేష్, సౌద్రి బసవరాజు త్రిమూర్తి,పట్టాభి,లక్కే గోవిందు, చంద్రప్ప గౌడ్,పకిరయ్య,వెంకటేష్,మహాదేవ, భూషణ్ గౌడ్,రామన్న గౌడ్,గోపాల్, వడ్డే ఉసేని,సోము, మల్లయ్యా, మాధవరెడ్డి, ఆల్లయ్య,నాగిరెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులు గిరి,ముకన్న, హనుమంతు,వీరేష్, ఎరిగేరి బసవరాజు, గ్రామ నాయకులు హనుమంతు, వెంకటేష్, మారెప్ప,ఉమాపతి, మహాదేవ, అయ్యప్ప,గట్టురు ఉసేని, గోంగుల ఈరణ్ణ,జాకీర్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది

# జీవో 396 ను వెనక్కి తీసుకోవాలి





**- రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతో సంక్షోభంలో దస్తావేజు లేఖర్లు**
**- రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతో దస్తావేజు లేఖర్లకు అన్యాయం**
**- జిల్లా దస్తావేజు లేఖర్లు సంఘం అధ్యక్షులు పైడి రామ్ ప్రసాద్**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో 396 ను వెనక్కి తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా దస్తావేజు లేఖర్లు సంఘం అధ్యక్షులు పైడి రామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. పది రోజుల నిరవదిక సమ్మెలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద 8 వ రోజు దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దస్తావేజు లేఖర్లు ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా వేలాదిమంది దస్తావేజు లేఖర్లు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడతాయని , జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందిస్తున్న దస్తావేజు లేఖర్లను పక్కన పెట్టి రిజిస్టేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం అన్యాయమని తెలిపారు. రిజిస్టేషన్ సేవా కేంద్రాల పేరుతో ప్రవేట్ విధానాలను తీసుకువచ్చి తమ వ్యవస్థను నామరూపాలు లేకుండా చేయవద్దని అన్నారు. దస్తావేజు లేఖర్లు ప్రభుత్వ వ్యతిరేకులు కాదని , ప్రభుత్వం పున ఆలోచన చేసి , జీవోను ఉపసంహరించుకోవాలని లేని యెడల ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దస్తావేజు లేఖర్లు సంఘం కార్యదర్శి బలివాడ సత్యన్నారాయణ , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరుకున్న దస్తావేజు లేఖరులు సమ్మె



**ఎమ్మిగనూరు, జులై 27(ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణం లో జీవో నంబర్ 396తో దస్తావేజు లేఖరుల ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు నరేంద్ర అన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సమ్మె 8వ రోజుకు చేరింది. కూటమి ప్రభుత్వం ఈ జీవో ద్వారా సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఆర్ఎస్కే కేంద్రాలు ఏర్పాటు చేయాలని చూస్తోందని ఆరోపించారు. దీనివల్ల లేఖరుల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మల్లికార్జున తిమ్మరాజు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రతకు అంకితమైన సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల సేవలు చిరస్మరణీయం

**- మాజీ పారామిలటరీ సైనికుడు గొర్లె సత్యారావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** దేశ భద్రతకు అంకితమైన సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల సేవలు చిరస్మరణీయం అని మాజీ పారామిలటరీ సైనికుడు గొర్లె సత్యారావు అన్నారు. దేశ అంతర్గత భద్రతకు వెన్నుముక గా నిలుస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ( సి.ఆర్.పి.ఎఫ్) 88 వ రైజింగ్ డే సందర్భంగా పారా మిలటరీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. దేశ సేవలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల త్యాగం , ధైర్య సాహసాలు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. సి.ఆర్.పి.ఎఫ్ దేశంలోనే అతిపెద్ద కేంద్ర సాయుధ పోలీస్ దళంగా అంతర్గత శాంతి భద్రతల పరిరక్షణ ,తీవ్రవాద వ్యతిరేక చర్యలు , ఎన్నికల భద్రత , ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. రైజింగ్ డే సందర్భంగా విధి నిర్వహణలో , పదవీ విరమణ పొందిన పారా మిలటరీ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ ,ఈ మహోన్నత దళం మరింత అభివృద్ధి చెందాలని , దేశానికి.మరిన్ని సేవలను అందించాలని ఆకాంక్షించారు.

## కరాటే పోటీ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారులు



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జులై 27** బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన విద్యార్థులు విశాఖపట్నంలో ఈ నెల 26న నిర్వహించిన 20వ ఏపీ స్టేట్ కెన్యూ ర్యూ ఇన్విటేషనల్ కరాటే పోటీ ఛాంపియన్‌షిప్--2026లో ప్రతిభ కనభరిచిన క్రీడాకారులకు మెడల్స్,ప్రశంసా పత్రాలను స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి,వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు సురేష్ బాబు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మాజీ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రహ్మణ్యం,మలినేని రామయ్య చేతుల మీదుగా విజేతలకు మెడల్స్,ధ్రువపత్రాలు అందచేశారు.పోటీల్లో అండర్-12 విభాగంలో వై. లిఖిత్ రెడ్డి ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించాడు ,అండర్-14 విభాగంలో నూతి వీర యశ్వంత్ ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించగా అండర్-9 విభాగంలో గగ్గెర ద్రాక్షాయని తృతీయ స్థానం లో బ్రాంచ్ మెడల్ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రెన్సీ బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ లైసెన్స్ కోచ్ జీ.వీ.ఎస్. శర్వాణి ఇన్స్టిట్యూట్ లో యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పెంచల్ రెడ్డి, ఇటుకల ప్రసాద్ గౌడ్,జి.పరిపూర్ణాచారి, బోలా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ కార్యదర్శి బి ఎస్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**గుంతకల్లు జూలై 27 (ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ కార్యదర్శి బి ఎస్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కసాపురం శ్రీ నెట్టికంట ఆంజనేయ స్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం తీసుకోన్నారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరు లు గుమ్మనూరు శ్రీనివా సులు ఆధ్వర్యంలో తన కార్యా లయం నందు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని అనురాగ వృద్ధాశ్రమము నందు వృద్ధుల కు గుమ్మనూరు శ్రీనివా సులు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు. బి ఎస్ కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు గత 15 సంవత్సరాల నుంచి ఉచిత అన్నదాన సర్వీస్ చేస్తున్నారని గుమ్మనూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకాష్ రెడ్డి, పాత కొత్తచెరువు రామచంద్ర, నక్కన్ దొడ్డి మురళి, లాలు స్వామి, గంగానగర్ రఘు, గుమ్మనూరు నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు బాధితులకు న్యాయం చేయాలి

-- కూనవరం సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు కోరిన సిపిఎం





**కూనవరం జులై 27 ప్రజా జ్యోతి** కూనవరం మండలంలోని రేగులపాడు, లింగాపురం, అభిచర్ల, కూటూరు, కోడేరు, తాళ్లగూడెం, భగవాన్పురం, రేపాక, చిన్నార్కూరు, అయ్యవారిగూడెం గ్రామాల ప్రజలు పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూర్ పరిధిలో తమ సాగుభూములు ముంపునకు గురవుతున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నష్టపరిహారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఈ గ్రామాల గిరిజన రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ముంపు భూములకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి, సంబంధిత గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ (పునరావాస) ప్యాకేజీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ప్రతి వర్షాకాలంలో వరదల కారణంగా కూనవరం మండలంలోని ఐదు గ్రామపంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యుత్ లేక మంచినీటి మోటార్లు పనిచేయక తాగునీటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయని పేర్కొంటూ, సబ్‌స్టేషన్ నుంచి బురదగూడెం వరకు ఆర్‌అండ్‌బి రహదారి వెంట కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల సమయంలో ఆరు గ్రామపంచాయతీల ప్రజలు వైద్యం, విద్యుత్, ఇతర అత్యవసర సేవల కోసం బయటకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బురదగూడెం బస్టాండ్ నుంచి చింతూరు మండలం తుమ్మల గ్రామం వరకు పూర్వం నుంచి ఉన్న ఎడ్లబండ్ల బాటను రహదారిగా అభివృద్ధి చేసి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మూడు ప్రధాన సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామసభ తీర్మానాలను పట్టించుకోకుండా నిధుల దుర్వినియోగం..

అధికారులపై విచారణ కోరిన పెద్దార్కుర్ ప్రజాప్రతినిధులు

ప్రోటోకాల్ ఉల్లంఘన, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం.. జిల్లా కలెక్టర్‌కు ఎంపీటీసీ దర్ముల అమ్మాజీ, మాజీ సర్పంచ్ మడకం నాగమణి వినతిపత్రం



**కూనవరం, జూలై 27:** ప్రజా జ్యోతి పోలవరం జిల్లా కూనవరం మండలం పెద్దార్కుర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనుల్లో అక్రమాలు, నిధుల దుర్వినియోగం జరిగాయని ఆరోపిస్తూ సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ దర్ముల అమ్మాజీ, మాజీ సర్పంచ్ మడకం నాగమణి, గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిలో, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్‌ను పాటించకుండా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవో జగన్నాధరావు ఒత్తిడితో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అలాగే కలెక్టర్ ఆదేశాల మేరకు మే నెలలో గండి కొత్తగూడెం గ్రామంలో నాలుగు వారాల పాటు గ్రామసభలు నిర్వహించినప్పటికీ, గ్రామస్థులు ప్రస్తావించిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీటి హ్యాండ్‌బోర్లు ఏర్పాటు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, కొత్త ఎంపీపీఎస్ పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రం మంజూరు వంటి ప్రధాన సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కోరారు.

## మిరియాల శ్రీను ఆధ్వర్యంలో రెండేళ్ల కూటమి పాలనపై ఇంటింటా ప్రచారం

--చిన శంకర్లపూడిలో అభివృద్ధి,సంక్షేమ పథకాలపై కరపత్రాల పంపిణీ

--ముఖ్య అతిథిగా సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు



**కాకినాడ జిల్లా జూలై 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించే కార్యక్రమం చినశంకర్లపూడి గ్రామంలో నిర్వహించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు,ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియాల శ్రీను,రామిశెట్టి శ్రీను,బద్దేటి వెంకట్రావు,మిరియాల వెంకట్రాజు,దువ్వా గంగబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చరిత్రలో చిరస్మరణీయం: వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**గుంతకల్లు జులై 27 (ప్రజా జ్యోతి):** మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని 60 అడుగుల రోడ్డులో గల డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం నైరుతి రెడ్డి మాట్లాడుతూ.. ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపో తాయన్నారు. భారత రాష్ట్రపతి పదవికి ముందు, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవల ప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో), ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) తో ఒక ఏరోస్పేస్ ఇంజనీర్ పనిచేశారని తెలిపారు. ఇండియన్ మిస్సైల్ మాన్ గా పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. 1998లో భారతదేశ పోఖ్రాన్–×× అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాం కేతిక, రాజకీయ పాత్ర పోషించా రని అన్నారు. భారత రాష్ట్రపతిగా అందించినటు వంటి సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు. అబ్దుల్ కలాం అడుగుజాడల్లో యువత నడిచి ఉన్నత శిఖ రాలకు చేరాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు, మహిళ, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, సీనియర్ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంబదూరు లో వైసీపీ ఆధ్వర్యంలోలి భారీ నిరసన ర్యాలీ







మద్యం షాపుల్లో అదనపులిధరల వసూళ్లు ఆపాలి

ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం సమర్పించిన నాయకులు

**కంబదూరు జూలై 27:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, కళ్యాణ దుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ (లక్ష్మీదేవి)సర్కిల్ నుండి పాత బస్టాండ్ లోని ఎక్సైజ్ కార్యాలయం వరకు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కంబదూరు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్,కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయించడం, అదనపు వసూళ్లు చేయడం నిలిపివేయాలని కోరారు. మండలంలో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, వాటిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటి వద్దకే అందించామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి గ్రామానికి మద్యాన్ని చేరవేస్తోందని విమర్శించారు.ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అక్రమ బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని, మద్యం దుకాణాల్లో జరుగుతున్న అధిక ధరల వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను వైసీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా డాక్టర్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య జిల్లా బూత్ స్థాయి విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, తాలూకా ఆర్టిఐ కిరణ్, మైనార్టీ విభాగం దాదు, వికలాంగుల విభాగం ఐపార్స్ పల్లి పాత లింగ ఎంపీపీ భీమేష్, జడ్పిటిసి నాగరాజు,వైస్ ఎంపీపీ సోమశేఖర్, ఆప్షన్ నెంబర్ ఫయాజ్, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశ్వర్లు, నూతిమడుగు రాము,రామస్వామి, మల్లేష్, గోపి, మల్లికార్జున ,శివప్రసాద్, క్రాంతి, తిమ్మరాజు, బాగేపల్లి చంద్ర, పవన్, రాయుడు ,అనిల్, రమేష్, వెంకటేశులు, శ్రీనివాసులు, హనుమంతు, నవ ,కన్నా, సునీల్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి మైనార్టీ నాయకులు



**గుంతకల్లు జూలై 27 (ప్రజా జ్యోతి):** సోమవారం ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు టిడిపి మైనార్టీ పట్టణ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 60 అడుగులు రోడ్లో గల ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి టిడిపి మైనార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం సామాన్య కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత పదవైన భారత రాష్ట్రపతిగా ఎదిగిన ఆయన జీవితం ప్రతి యువకుడికి ఆదర్శమని.. విదేశాల నుంచి ఎన్నో ఆకర్షణీయమైన అవకాశా లు వచ్చినప్పటికీ, తన ప్రతిభను దేశానికే అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. విద్యార్థుల తో ఎంతో ఆప్యాయంగా మెలిగే కలాం గారు, “కలలు కనండి… ఆ కలలను నిజం చేసుకునే వరకు ఆగొద్దు” అనే సందేశంతో కోట్లాది మంది యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, విజ్ఞాన శాస్త్రం, విద్య, యువశక్తిపై ఆయన వేసిన చెరగని ముద్ర ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశభక్తి, విలువలు, సేవా తత్వం, అంకితభావం ప్రతి భారతీ యుడికి స్ఫూర్తిదాయక మని, ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా యువ త ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి మైనార్టీ నాయకులు గుజారి మహమ్మద్ ఖాజా, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫజులుర్ రెహిమాన్, మాజీ కౌన్సిలర్ యూనస్, పి.ఎస్ మస్తాన్, మైనార్టీ నాయకు లు షంషుద్దీన్, పండ్ల మస్తాన్, షమీర్ బాషా, వలి బాషా, హుస్సేన్ పీరా, రఫీక్ పాల్గొన్నారు.

## ఓఎన్‌జీసీ సీఎస్‌ఆర్ నిధులతో రూ.1 కోటి వ్యయంతో వాకింగ్ ట్రాక్, కంచె ఏర్పాటు




**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పోలమ్మ చెరువుగట్టు వద్ద ఓఎన్‌జీసీ సీఎస్‌ఆర్ నిధులతో రూ.1 కోటి వ్యయంతో చేపట్టనున్న వాకింగ్ ట్రాక్, కంచె ఏర్పాటు మరియు ఇతర సుందరీకరణ పనులకు ఈరోజు గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు గారు, ఓఎన్‌జీసీ కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఒ అసెట్ మేనేజర్ శ్రీ ప్రభల్‌సేన్ గుప్తా గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ముమ్మిడివరం నియోజకవర్గ అభివృద్ధికి ఓఎన్‌జీసీ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) నిధుల ద్వారా అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనలో ఓఎన్‌జీసీ భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. అదేవిధంగా, ఇతర కార్పొరేట్ సంస్థలు కూడా తమ సీఎస్‌ఆర్ నిధుల ద్వారా సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ ముమ్మిడివరం నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీమతి శంకర్ పావని , ఓఎన్‌జీసీ కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఒ అసెట్ మేనేజర్ శ్రీ ప్రభల్‌సేన్ గుప్తా , ఓఎన్‌జీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు, కూటమి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట--వెన్నా శివ,మేడిశెట్టి బాబీ

--కత్తిపూడిలో కూటమి ప్రభుత్వ విజయాలపై ఇంటింటి ప్రచారం

-- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో ఇంటింటి ప్రచారం



**కాకినాడ జిల్లా జూలై 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు,ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కత్తిపూడి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.రెండేళ్ల అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొంటూ,రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,కాకినాడ జిల్లా టీఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కంచిబోయిన శ్రీను,కత్తిపూడి టీడీపీ టౌన్ అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీ సాదనాల లక్ష్మీబాబు,శంఖవరం మండల జనసేన అధ్యక్షులు గాబు సుభాష్, గాబు శివ,ప్రత్తిపాడు ఏఎంసీ డైరెక్టర్ నాయుడు సూరిబాబు,టీడీపీ నాయకులు రౌతు శివ,నక్కాశ్రీను,జనసేన నాయకులు పోసిన శ్రీను,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్రగడకు గొంతిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘన నివాళి



**కాకినాడ జిల్లా జూలై 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడిలో మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు ఘన నివాళులర్పించారు.ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు గొంతిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకున్న వైసీపీ నాయకులు,కార్యకర్తలు ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్,ముద్రగడ తనయుడు ముద్రగడ గిరిబాబును కలిసి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రి,అచ్చిరాజు సూరిబాబు,ధర్మయ్య,మల్లయ్య కృష్ణ,చిట్టి అప్పారావు,రాఘవ,పల్లి రత్నకుమారి,నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## యువతకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం





**హాలహర్వి, జూలై 27, ప్రజా జ్యోతి న్యూస్ :-** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాలహర్వి మండల ఐటిడిపి చానపాటి నాగరాజు, పచ్చారపల్లి గోపాల్ నాయకులు ఆస్పరి మండలంలో జరిగిన క్యాడర్ మీటింగ్లో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యువతకు అధినేత దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చంద్ర బాబు నాయుడు మాట్లాడుతూ.. పార్టీకి యువత శక్తివంతమైన వెన్నెముక అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో యువ నాయకత్వం ఎల్లవేళలా ముందుండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని యువనాయకులు అధినేత చంద్రబాబుకు తెలిపారు.

# మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ!

**డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం**

**డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి**

**-- వైఎస్ఆర్‌సిపి నాయకులు మోకా శ్రీనివాస్రావు నడవపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు**



జూలై 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన ర్యాలీలో ప్రతి నిరుద్యోగ యువకుడు, ప్రతి విద్యార్థి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మోకా శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు.

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ భారీ అవకతవకలకు నిలయంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కూటమి ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలని శివ కిరణ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలులో వైఫల్యంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మెగా డీఎస్సీ అంటూ మెగా స్కాం**

ఎన్నికల సమయంలో "తొలి సంతకం డీఎస్సీపైనే" అంటూ గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే డీఎస్సీని అవినీతి, అక్రమాలకు వేదికగా మార్చిందని ఆయన ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ విద్యార్థులను పక్కనబెట్టి, అర్హతలకు తూట్లు పొడుస్తూ ఉద్యోగాల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని విమర్శించారు. తమకు అనుకూలంగా ప్రత్యేక జీవోలు తీసుకొచ్చి, పని పూర్తయ్యాక వాటిని రద్దు చేయడం ప్రభుత్వ దురుద్దేశానికి నిదర్శనమన్నారు. మెరిట్‌ను చంపి... మనీని రాజుగా చేసిన ఈ డీఎస్సీ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వైఎస్ఆర్‌సిపి పోరాటం కొనసాగుతుంది" అని శివ కిరణ్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా స్తంభించింది**

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పూర్తిగా స్తంభించడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగి, ప్రతి విద్యార్థి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు.

**జూలై 28న జరిగే నిరసన ర్యాలీని విజయవంతం చేయండి**

డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై

# ఏలూరులో ఇంటింటికీ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.. కూటమి పాలనపై ప్రచారం

**--కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమం,అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాల పంపిణీ**

**--45 రోజుల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం**

**--ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు అడ్డాల త్రిమూర్తులు,రొంగల సత్యనారాయణ**




**కాకినాడ జిల్లా జూలై 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు.ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి కూటమి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఇంటింటి ప్రచారానికి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే సత్యప్రభకు స్థానిక టీడీపీ నాయకులు అడ్డాల త్రిమూర్తులు,రొంగల సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళలు,గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.గ్రామ వీధుల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే సత్యప్రభ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.సూపర్ సిక్స్ హామీల అమలు ద్వారా సంక్షేమాన్ని పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.నేటి నుంచి 45 రోజుల పాటు గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, నాయకులు అడ్డాల త్రిమూర్తులు,రొంగల సత్యనారాయణ, గొంతిన సురేష్,మంతెన వెంకటరమణ, మిరియాల శ్రీను,సత్యం శెట్టి సీతబాబు,ఇళ్ల అప్పారావు,లొండ లోవరాజు,బొల్లు కొండబాబు,వెలుగుల నాని,బొల్లు చిన్నా,జువ్విన తిరుప తిరావు,తూము కొండబాబు పోల్నాటి భగవాన్,తటవర్తి సుబ్బారావు,యర్రాబత్తుల గోవిందు నాయుడు,దాకారపు కృష్ణ,రామకుర్తి కామేష్,శీరం శ్రీను తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ!

**డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం**

**డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి**

**-- వైఎస్ఆర్‌సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్**



**రాయచోటి జూలై 27 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ భారీ అవకతవకలకు నిలయంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కూటమి ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలని వైఎస్ఆర్‌సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్ తీవ్రంగా విమర్శించారు. డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలులో వైఫల్యంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మెగా డీఎస్సీ అంటూ మెగా స్కాం**

ఎన్నికల సమయంలో "తొలి సంతకం డీఎస్సీపైనే" అంటూ గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే డీఎస్సీని అవినీతి, అక్రమాలకు వేదికగా మార్చిందని ఆయన ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ విద్యార్థులను పక్కనబెట్టి, అర్హతలకు తూట్లు పొడుస్తూ ఉద్యోగాల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని విమర్శించారు. తమకు అనుకూలంగా ప్రత్యేక జీవోలు తీసుకొచ్చి, పని పూర్తయ్యాక వాటిని రద్దు చేయడం ప్రభుత్వ దురుద్దేశానికి నిదర్శనమన్నారు. మెరిట్‌ను చంపి... మనీని రాజుగా చేసిన ఈ డీఎస్సీ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వైఎస్ఆర్‌సిపి పోరాటం కొనసాగుతుంది" అని విజయభాస్కర్ స్పష్టం చేశారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా స్తంభించింది**

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పూర్తిగా స్తంభించడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగి, ప్రతి విద్యార్థి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు.

**జూలై 28న జరిగే నిరసన ర్యాలీని విజయవంతం చేయండి**

డీఎస్సీ అవకతవకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై జూలై 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన ర్యాలీలో ప్రతి నిరుద్యోగ యువకుడు, ప్రతి విద్యార్థి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శిబ్యాల విజయభాస్కర్ పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత-ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

**--చేయూత సంస్థ ఆధ్వర్యంలో 10 వేల సీడ్ బాల్స్ తయారీ..**

**--భారీగా పాల్గొన్న విద్యార్థులు,స్వచ్ఛంద సేవకులు**




**కాకినాడ జిల్లా జూలై 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడలో పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 వేల సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.కాకినాడలోని చేయూత చిల్డ్రన్ హోమ్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ డివిజన్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఎన్ రామచంద్రరావు,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,యువత,ప్రకృతి ప్రేమికులు,స్వచ్ఛంద సేవకులు, వివిధ రంగాల ప్రతినిధులు,చేయూత సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సీడ్ బాల్స్ తయారీలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వాన్ని అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు.చేయూత చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ "ఒక సీడ్ బాల్.. ఒక చెట్టు.. ఒక పచ్చని భవిష్యత్తు" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు,అటవీ శాఖ ధికారులు, ప్రజాప్రతినిధులు,దాతలు,సభ్యులు,స్వచ్ఛంద సేవకులు,విద్యార్థులు,మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను వర్షాకాలంలో అనువైన ప్రాంతాల్లో విస్తరించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంతో రైతులకు ఆర్థిక భరోసా

- ప్రతీ ఒక్క రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మొక్కజొన్న రైతులు నెలాఖరులోగా ప్రీమియం చెల్లించాలి
- పి. ఏ.సి.ఎస్ చైర్మన్ వండాన మురళీ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంతో రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ అన్నారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక పి. ఏ.సి.ఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో చేరేందుకు మొక్కజొన్న రైతులు ఎకరానికి 66 రూపాయల ప్రీమియంతో ఈ నెలాఖరులోగా చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా వరిపైన ఎకరానికి రూ.160 వచ్చే నెల ఆగష్టు 15 లోగా చెల్లించాలని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ఫసల్ భీమా పథకం ఎంతో ముఖ్యమని , ఈ ఫసల్ భీమా మీ సేవలో లేదా పి. ఏ.సి.ఎస్ కార్యాలయంలో చెల్లించవచ్చునని అన్నారు. ఆధార్ కార్డు , వన్ బి ,పాస్ ఫోటో తో నేరుగా పి. ఏ.సి.ఎస్ ను సంప్రదించవచ్చునని వివరించారు. కొత్తగా రుణాలు కావలసిన రైతులు వన్ బు ,ఆధార్ కార్డు పట్టుకుని వస్తె ఎకరానికి రూ. 80 వేలు చొప్పున క్రాప్ లోన్ అందించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్క రైతు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు పొందూరు మండలంలో ఎటువంటి ఎరువుల కొరత లేదని , ప్రతీ ఆర్.ఎస్. కె లలో ఏపీ. ఐ. ఎం.ఎస్ యాప్ ద్వారా ఎరువులు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు , డైరెక్టర్ దుంపల సత్యం , వ్యవసాయ శాఖ ఏ. ఓ మొజ్జాడ శ్రీనివాస రావు , పి. ఏ.సి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలచెరువులో సైకిలెక్కిన 20 కుటుంబాలు

**ఆహ్వానించిన సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 27 (ప్రజా జ్యోతి)** చింతల చెరువు గ్రామానికి చెందిన బిజివేముల రమణారెడ్డి,గాజుల పల్లె చెంచిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చింతలచెరువు పంచాయతీ చింతలచెరువు గ్రామం బీసీ కాలనీ నుంచి 20 కుటుంబాలు టీడీపీ ఇంచార్జి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నూరు ఇస్మాయిల్,గూడూరు కరీం, మస్తాన్,బ్రహ్మయ్య, నారాయణ, చిన్న బ్రహ్మయ్య, పీరయ్య, సిద్దయ్య, పెద్ద పీరయ్య,వెంకటసుబ్బయ్య తదితరులు పార్టీ లో చేరారు.

## అంజలి పుట్టినరోజు పిల్లలకు స్వీట్లు, పంచి మొక్కలు నాటారు.




**హాలహర్వి జూలై 27, ప్రజా జ్యోతి:-** అంజలి పుట్టినరోజు సందర్భంగా సోమవారం అంగన్వాడి తమ స్నేహితులకు మరియు ప్రాథమిక పాఠశాల పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. పుట్టినరోజును సేవా దినంగా జరుపుకోవడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. అంజలికి స్నేహితులు, ఉపాధ్యాయులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సేవే ఉత్తమ జన్మదిన బహుమానం అన్నారు.

## సూర్యనారాయణ రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 27 (ప్రజా జ్యోతి)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా అధిష్టానం ఆదేశాల మేరకు బద్వేల్ టిడిపి ఇన్చార్జి మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం ఐదవ వార్డు లోని ఎగువ బ్రాహ్మణ వీధి, దిగువ బ్రాహ్మణ వీధి, దూల్లవీధి లలో పర్యటించారు. బద్వేల్ టిడిపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు, కొంకుల రామకృష్ణ, శ్రీరాములు, రమణయ్య, రవికుమార్, ప్రశాంత్, గనుమంతు రాజేష్, వాకా వాసు గ్రామంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సూర్యనారాయణ రెడ్డి కి గజమాల తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్సీల సంక్షేమానికి వైఎస్సార్--జగన్ హయాంలలోనే పెద్దపీట





**వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి:గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**నూతన పదవులు పొందిన ఎస్సీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కలిసి కృతజ్ఞతలు తెలిపిన దళిత నాయకులు**

**రాయచోటి జూలై 27 ప్రజా జ్యోతి** దళితుల సంక్షేమం, సామాజిక సాధికారత కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని ఎస్సీల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం లో పార్టీ ఎస్సీ సెల్‌కు నూతనంగా నియమితులైన నాయకులు శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులుగా నియమితులైన సీతారాం, బాలాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా రామాంజనేయులు, చంద్ర హొసన్, ఓబులేసు, మండల సభ్యుడిగా నాగార్జున తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన దళితులలో ఎవరు పుట్టాలని కోరుకుంటారు అనే వ్యాఖ్య దళితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్, జగన్ ప్రభుత్వాల హయాంలో దళితవాడల్లో పక్కా గృహాలు, సీసీ రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలుతో దళిత కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. ఆ అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మరువలేరని అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన వైఎస్సార్, జగన్ ప్రభుత్వాల పట్ల తమకు ప్రత్యేక కృతజ్ఞతాభావం ఉందని నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, దళితుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, దళితుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్కా అంజనప్ప, నియోజక వర్గ అధ్యక్షుడు సగినాల శివ శంకర, జిల్లా కార్యదర్సులు మీసాల ఆంజనేయులు, మదన మోహన్, జాలా మహేష్, నాయకులు యండపల్లె పవన్, గంగాధర్,పోశాల అఖిల్, సందీప్, ఓబులేసు, వెంకటాద్రి,ఓబులేసు, రెడ్డిబాబు, వాసు,నాగరాజు ,అయ్యప్ప, వెంకటేశ్వర్లు, రెడ్డిబాబు, రాచరాయుడు, బాలు, ధన,దేవేంద్ర, నాగేంద్ర, జయరామయ్య, రామాంజి ,సన్నీ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- రాష్ట్రాన్ని విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా నిలపాలన్నదే లక్ష్యం
- ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం
- విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలకు శ్రీకారం
- రూ.1.20 కోట్ల విరాళంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మించడం అభినందించదగ్గ విషయం
- కళాశాల భవనాన్ని ప్రారంభించిన విద్యా , ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్




**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా నిలపాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని విద్యా , ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో పోలవరపు మాధవరావు , ఇతర కుటుంబ సభ్యుల విరాళం మేరకు రూ. 1.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రభుత బాలికల జూనియర్ కళాశాల భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ద్వారానే రాష్ట్ర భవిష్యత్ నిర్మాణం సాధ్యపడుతుందనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతుందన్నారు. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను , కళాశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆధునిక తరగతులు ,త్రాగునీరు ,పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పాఠశాలలను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ప్రతీ విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ద్వారా ఉపాధ్యాయులు , తల్లిదండ్రుల మధ్య సమన్వయం పెంచుతూ విద్యార్థుల విద్య పట్ల అంకితభావం చూపిస్తున్నామన్నారు. తల్లికి వందనం వంటి పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ,ప్రతీ చిన్నారి చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పోలవరపు మాధవరావు కుటుంబం రూ. 1.20 కోట్ల విరాళం తో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పెనమలూరు నియోజకవర్గం అబ్జర్వర్,రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు , మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ,ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, కలెక్టర్ డీకే బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ,కూటమి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలం

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి
- ప్రభుత్వ పథకాలు ,అందిస్తున్న సంక్షేమం గురించి ఇంటింటికీ చేరవేయాలి
- పెనమలూరు లో పార్టీ నాయకులు , కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం
- నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం - ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికీ చేరాలి
- ఎమ్మెల్యే బోడే ప్రసాద్ - పార్టీ బలోపేతంలో ప్రతీ కార్యకర్త పాత్ర కీలకం
- బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలి
- నియోజకవర్గ అబ్జర్వర్ ఎరుబోతు రమణారావు






**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పెనమలూరు నియోజకవర్గం ఓ హోటల్ నందు సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తలు ,నాయకులతో విద్యా , ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కేడర్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం పెనమూలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, నియోజకవర్గ అబ్జర్వర్ ,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే అసలైన బలమని అన్నారు. ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి , సంక్షేమం కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ,పార్టీపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను విజయతీరాలకు చేర్చేందుకు నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ చేరేలా కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి విస్తృతంగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ పార్టీ బలోపేతం లో ప్రతీ ఒక్క కార్యకర్త పాత్రే అత్యంత కీలకం అన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి , ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ ,నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బద్వేల్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**- పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 27 (ప్రజా జ్యోతి)** బద్వేలు నియోజకవర్గం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం 5,17 వ వార్డుల్లో రెండేళ్ల కూటమి పాలనపై అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి, ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రివర్యులు నారా లోకేష్ లు దేశవ్యాప్తంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా అందజేస్తున్నామని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి కేంద్ర సహాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 అందిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్ల పునరుద్ధరణ, యువతకు ఉద్యోగాల కల్పన వంటి హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు స్థానిక వార్డు ప్రజలు,నాయకులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికి, శాలువా, గజమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు, అలాగే మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# బద్వేల్‌లోఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 27 (ప్రజా జ్యోతి)** మిస్సైల్ మ్యాన్, భారతరత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతిని బద్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కార్యనిర్వాహకులు ఎస్.ఏ. సత్తార్, సభా అధ్యక్షులు బద్వేల్ గురుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఏ. సత్తార్ మాట్లాడుతూ, చాలా కాలంగా కలాం గారి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కలలు కన్నానని తెలిపారు. గురుమూర్తి సహకారంతో ఈరోజు ఆ కల సాకారమైందన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు కలాం గారి వ్యక్తిత్వం, సేవల గురించి ప్రసంగించారు. మహనీయులను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని బద్వేల్ గురుమూర్తి అన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని, బద్వేల్ పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

**తాత్కాలిక అడ్‌హాక్ కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.**

కన్వీనర్: ఎస్.ఏ. సత్తార్, గౌరవాధ్యక్షులు బద్వేల్ గురుమూర్తి,




సలహాదారులు: కొండపల్లి చిన్న సుబ్బారావు, నాన్నబాల వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అమెరికా నుంచి స్వదేశానికి వచ్చిన గురుమూర్తిని, కార్యనిర్వాహకులు ఎస్.ఏ. సత్తార్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు ఫౌండేషన్‌కు రూ.5,000 ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మరాటా జాతీయ నాయకులు సక్సెస్ సాగర్, పట్టణ అభివృద్ధి సొసైటీ కోశాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి, సంఘమిత్ర ఫౌండేషన్ నాయకులు సొద్దల పెంచలయ్య, ఓ.ఎస్.వి. ప్రసాద్, ఆవాస్ కమిటీ రాష్ట్ర నాయకులు అన్వర్ బాషా, రాష్ట్ర దళిత నాయకులు ముళ్లపాటి పిచ్చయ్య, డి.హెచ్.పి.ఎస్ నాయకులు పడిగే వెంకటరమణ, మారెళ్ల శ్రీనివాసులు, ట్రావెల్ రసూల్, ఎస్.ఎన్. సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.


# నాకు పింఛను ఇప్పించండి అయ్యా : ఓ దివ్యంగురాలు

**గోపవరం జూలై 27 ప్రజా జ్యోతి న్యూస్......**ఆమెకు ఏ రాజకీయ అండదండలు లేవు పెద్ద అధికారి నుండి చిన్న అధికారి వరకు పంచాయతీ ప్రెసిడెంట్ నుండి పాలకవర్గ పాలకుల వరకు ఆమె దీన పరిస్థితిని మొరపెట్టుకున్న ఆమె ను ఆ స్థితిని చూసి చలించని అధికారి లేక పోయా ..నాయకుడు లేక పాయ....... రోజువారి ఆమె ఆరోగ్య ఖర్చులు నిమిత్తం అర్ధ రూపాయి ఆమె చేతులో లేకపాయ....... భర్త కూడా ఆమెకు తోడు కోసం ఇంటికే పరిమితమైపాయ.. మంచానికి పరిమితమైన ఓ దివ్యాంగురాలు దీన గాధ. కడప జిల్లా అట్లూరు మండలం కొండూరు పంచాయతీ రెడ్డిపల్లి గ్రామంలో నివసించే. కొమరపు కొండమ్మ వయస్సు 51 సంవత్సరములు గత ఐదు సంవత్సరాల నుండి పక్షవాతంతో మంచానికి పరిమితం అయింది ఆమె కాలకృత్యాలు తీర్చుకోవాలంటే మరొక మనిషి సహాయం ఉంటేనే తీర్చుకోలేని పరిస్థితి అలాంటి ఈమెకు దివ్యాంగుల పెన్షన్ కావాలని కడపలోని రిమ్స్ హాస్పిటల్లో పరీక్షలు చేయించు కున్న ఆమె కు డాక్టర్ గారు 50% పర్సెంటు మాత్రమే ఉందని సర్టిఫికెట్ ఇచ్చారు కానీ అది తీసుకొని దివ్యాంగుల పెన్షన్ కు అప్లై చేస్తే నీకు 50% మాత్రమే పర్సంటేజ్ ఉంది నీకు దివ్యాంగుల పెన్షన్ రాదు అని అధికారులు అన్నారు. దీంతో దిక్కుతోచని పరిస్థితిలో ఆమె అయోమయం లో పడింది . మంచం నుండి లేచి ఆమె పనులు ఆమె చేసుకోలేని స్థితిలో ఉంటే .50% పర్సెంటు మాత్రమే ఉందని ఆ డాక్టర్ గారు ఎలా చెప్పారో అర్థం కావడం లేదు. దయచేసి ఆమె పరిస్థితిని దగ్గరగా చూసి ఏ స్థితిలో ఉందో.. మంచం నుండి లేచి నిలబడే శక్తి ఉందా లేదా . ఆమెను మీరే చూసి దివ్యాంగుల పెన్షన్ కు అర్హురాలా కాదా మీకే తెలుస్తుంది . గత ఐదు సంవత్సరాలు నుండి మంచానికే పరిమితమైన ఆమెను ఆమె బాగోగులను తన భర్త కొమురపు పెంచలయ్య మాత్రమే చూసుకుంటున్నాడు. ఆమె దీన స్థితి చూసి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆమె మీద కనికరం చూపించి ఆమెకు దివ్యాంగుల పెన్షన్ వచ్చేలాగా ఏర్పాటు చేయవలసిందిగా



దీనస్థితిలో వేడుకుంటుంది.

## ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ప్రతిపాదిత రామాలయ నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఆలయ నిర్మాణాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో నిర్మాణానికి మార్గం సుగమమైంది. జిల్లా కలెక్టర్ జారీ చేసిన నిరభ్యంతర పత్రం చట్టబద్ధమేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ స్థలంలో నిబంధనల మేరకు ఆలయ నిర్మాణం చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌లో బలం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ భూమిలో నిబంధనలకు అనుగుణంగా ఆలయం నిర్మించేందుకు అనుమతి ఇవ్వడంలో తప్పేమీ లేదని వెల్లడించింది. సుప్రీంకోర్టు తీర్పును స్థానికులు, భక్తులు స్వాగతించారు. ఆలయ నిర్మాణ పనులు ఇక వేగం పుంజుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ తీర్పు రామభక్తులకు ఆనందాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. “ఆకివీడులో రామాలయ నిర్మాణానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. సత్యం గెలిచింది. ధర్మం గెలిచింది. శ్రీరాముడు గెలిచాడు. జై శ్రీరామ్” అంటూ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు

## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు



అమెరికా-ఇరాన్ మధ్య వారాంతంలో సైనిక దాడులు నిలిచిపోవడంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు సోమవారం భారీగా తగ్గాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా ఏడు శాతం మేర పడిపోగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) చమురు కూడా ఏడు శాతం వరకు తగ్గింది. దీంతో గత మూడు వారాలుగా కొనసాగిన భారీ ర్యాలీకి తాత్కాలిక బ్రేక్ పడింది. ఇరాన్ ఇకపై అమెరికా దాడులు జరగనంత వరకు తాము కూడా దాడులకు దిగబోమని సంకేతాలు ఇవ్వడంతో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న అంచనాలు మార్కెట్‌లో పెరిగాయి. దీంతో బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు సుమారు 91 డాలర్ల వద్దకు, డబ్ల్యూటీఐ ధర 85 డాలర్ల దిగువకు చేరింది. గత వారంలో హర్మూజ్, బాబ్ ఎల్ మండెబ్ జలసంధుల్లో సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుందనే భయంతో బ్రెంట్ ధర 100 డాలర్ల మార్కును దాటిన విషయం తెలిసిందే. అయితే ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎర్ర సముద్రంలోని సౌదీ అరామ్‌కో చమురు కేంద్రాలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు భౌగోళిక ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నట్లు సూచిస్తున్నాయని పేర్కొంటున్నారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా కూడా ఇంకా పూర్తిగా సాధారణ స్థితికి రాలేదని గుర్తుచేస్తున్నారు.

## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర



భారత కరెన్సీ వినియోగంపై నేపాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఆంక్షలను సడలిస్తూ, రూ. 200, రూ. 500 విలువైన భారత కరెన్సీ నోట్లను దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతించింది. భారతీయులు, నేపాలీ పౌరులు ఇరు దేశాల మధ్య ప్రయాణించేటప్పుడు రూ. 25,000 పరిమితికి లోబడి ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో 2016లో భారత్ చేపట్టిన నోట్ల రద్దు అనంతరం విధించిన నిబంధనలకు తెరపడినట్లయింది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ఆర్‌బీ) ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను తిరిగి జారీ చేసింది. 2016 నవంబర్ 9 తర్వాత ముద్రించిన కొత్త రూ. 200, రూ. 500 నోట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న పాత రూ. 500, రూ. 1,000 నోట్లపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది. వాస్తవానికి ఈ నిబంధనలు ఫిబ్రవరి 11నే నేపాల్ గెజిట్‌లో ప్రచురితమైనప్పటికీ, అమలులో స్పష్టత కోసం కేంద్ర బ్యాంక్ మరోసారి ఈ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులపై ఎన్ఆర్‌బీ ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ మాట్లాడుతూ.. నేపాల్ పౌరులు భారత్ నుంచి మాత్రమే ఈ కరెన్సీని దేశంలోకి తీసుకురావాలని, అలాగే నేపాల్ నుంచి భారత్‌కు తప్ప మరే ఇతర దేశానికీ తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ తాజా నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారం, పర్యాటకం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా నేపాలీ వ్యాపారులు, భారత పర్యాటకులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. భారత్, నేపాల్ మధ్య స్వేచ్ఛాయుత సరిహద్దు ఉండటంతో పాటు ప్రజల మధ్య, వాణిజ్యపరంగా బలమైన సంబంధాలు ఉన్నాయి. భారత్, నేపాల్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. నోట్ల రద్దు తర్వాత కేవలం రూ. 100, అంతకంటే తక్కువ విలువైన నోట్లను మాత్రమే అనుమతించడంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మొత్తం నగదు పరిమితి రూ. 25,000గా ఉన్నప్పటికీ, అధిక విలువ కలిగిన నోట్లను అనుమతించడం వల్ల సరిహద్దుల్లో నగదు లావాదేవీలు సులభతరం కానున్నాయి. ఇతర విదేశీ కరెన్సీల విషయంలో ఎటువంటి డిక్లరేషన్ లేకుండా 5,000 డాలర్ల వరకు దేశంలోకి తీసుకువచ్చే నిబంధన యధాతథంగా కొనసాగుతుంది.

# రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి



అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ ఆరోపణలపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఐజీ ఎస్.కిరణ్? నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం విరాళాల దుర్వినియోగంపై దర్యాప్తు చేస్తోందని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సిట్‌లో ఐదో సభ్యుడిగా ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా చేర్చాలని ఆదేశించారు. విరాళాల నిధుల మళ్లింపు, రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సిట్‌ను ఆదేశించిన ధర్మాసనం, రెండు వారాల్లో దర్యాప్తు పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అయితే విరాళాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. సిట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. “మేము ఇన్?స్పెక్టర్? జనరల్ ఆఫ్? పోలీస్? కిరణ్? ఎస్? నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశాం. ఇందులో ఒక డిప్యూటీ ఇన్?స్పెక్టర్? జనరల్ (డీఐజీ), ఒక సీనియర్? సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్? (ఎస్?ఎస్?పీ), ఒక అడిషనల్ సూపరింటెండెంట్? ఆఫ్ పోలీస్? (ఏఎస్?పీ) ఉన్నారు. ఈ బృందంలో ఫోరెన్సిక్? ఆడిటర్?ను కూడా భాగం చేస్తాం. జులై 25న ఏర్పాటైన ఈ సిట్ ప్రస్తుతం ఈ? కేసును దర్యాప్తు చేస్తోంది “ అని చెప్పారు. ఇక పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్? దేవదత్? కామత్ తన వాదనలు వినిపిస్తూ, “ప్రజలు రూ.500, రూ.1000 నోట్లను విరాళాలుగా ఇచ్చారు. కానీ ఆ డబ్బు ట్రస్ట్?కు చేరలేదు. ట్రస్ట్?కు లభించిన మొత్తాన్ని వెబ్?సైట్?లో ఉంచితే, తమ డబ్బు ఎక్కడకు చేరిందో ప్రజలు తెలుసుకుంటారు. ఇదేమీ లిటిగేషన్? వ్యాజ్యం కాదు” అని అన్నారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిట్?కు అన్ని వివరాలు పరిశీలించే అవకాశం ఉంటుందని, పైగా ప్రస్తుతానికి ఈ కేసును క్లోజ్ చేయడం లేదని పేర్కొంది. “ప్రస్తుతానికి మీరంతా సమస్యలను నోట్ చేసుకోండి. ఇప్పుడు మా పూర్తి దృష్టి దర్యాప్తుపైనే ఉంది. మనకు వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు అవసరం. మూకు నివేదిక సమర్పించమని వారిని అడుగుతున్నాం. మిగిలిన విషయాలను మేము తర్వాతి దశలో నిర్ణయిస్తాం” అని బెంచ్? స్పష్టం చేసింది.

### రాజకీయం చేయొద్దు

ఇంతకు ముందు అయోధ్య రామమందిర విరాళాల కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును రాజకీయం చేయవద్దని, కోర్టులు రాజకీయాలకు వేదిక కాదని స్పష్టం చేసింది. ఇది ఒక సాధారణ నేరమని, తాము సరైన మార్గంలో దర్యాప్తు జరిగేలా చూస్తామని తెలిపింది. కాగా, ఈ కేసు దర్యాప్తునకు యూపీ గవర్నమెంట్ ఓ సిట్?ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ రాష్ట్ర పోలీసులు దానిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. దీనితో సుప్రీంకోర్టు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది.
సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్? వి.మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేసింది. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర విరాళాల అక్రమాలపై విచారణ సిట్? చేయవచ్చా? అని ఉత్తరప్రదేశ్? ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అంతకుముందు సొలిసిటర్ జనరల్ మెహతా మాట్లాడుతూ, కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఉత్తరప్రదేశ్? రాష్ట్ర ప్రభుత్వం స్టేటస్? రిపోర్టు దాఖలు చేసిందని తెలిపారు. “దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటి వరకు 8 మందిని అరెస్టు చేశారు. నేను అంత కంటే ఎక్కువ వివరాలు వెల్లడించలేను” అని అన్నారు. దీనితో కేసును సిట్? దర్యాప్తు చేస్తోందా? అని కోర్టు ప్రశ్నించగా, “నిజానిజాలను తెలుసుకోవడానికి మాత్రమే సిట్? ఏర్పాటు చేశారు. ఇప్పుడు దీనిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో ఒక నేరం జరిగిందని మాత్రమే సిట్? కనిపెట్టింది” అని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

# వైసీపీ నేతలకు సన్ స్ట్రోక్స్...

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వింత పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీలో దూకుడు కలిగిన నేతలు చుట్టూ ఇప్పుడు కేసులు అలుముకుంటున్నాయి. అయితే అవి కూటమి ప్రభుత్వం పెట్టిన కేసులు కాదు. వారి వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలతో నమోదవుతున్నవే అధికం. తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏకంగా సొంత కోడలు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫ్యామిలీకి చిక్కులు తప్పేలా లేవు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకు మూలంగా ఇబ్బందులు తెచ్చుకున్నారు. కొడుకు తో పాటు అరెస్టయ్యారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అరెస్టయ్యే అవకాశం ఉంది. అది కూడా కుమారుడు మూలంగానే. ఎందుకంటే కుమారుడి పేరుతో.. ఆస్తి యజమాని బతికి ఉండగానే తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు కాబట్టి.కేవలం కుమారుల మూలంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు పోలీస్ కేసులకు చిక్కారు. అరెస్టులు సైతం నడుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు అనేవి సహజం. అలానే రోడ్డు ప్రమాదానికి కారణం అయ్యారు మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడు. అయితే కుమారుడ్ని కేసు నుంచి తప్పించేందుకు మరొకరిని బలిపశువు చేశారు అప్పలరాజు. అలా కుమారుడ్ని బయటపడేసే క్రమంలో ఇద్దరు దొరికిపోయారు. ప్రస్తుతం ఇద్దరూ ఒకే జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే పెద్దమనిషి పాత్ర పోషించి సమస్య పరిష్కరించుకుంటే బాగుండేది. కానీ దానిని రాజకీయ కుట్రగా ఆయన అభివర్ణిస్తున్నారు.మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం అలానే తన కుమారుడు మూలంగా కేసుకు గురయ్యారు. తన కుమారుడికి అడ్డగోలుగా నాలుగు కోట్ల రూపాయల విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు.. ఏకంగా బతికున్న యజమానిని చనిపోయినట్టు చూపించి.. వారి వారసుల పేరుతో తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించి.. కుమారుడి పేరుతో



రిజిస్ట్రేషన్ చేయించారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నప్పుడు, ఒక పెద్ద మనిషిగా చలామణిలో ఉన్నప్పుడు ఇటువంటి అడ్డగోలు వ్యవహారానికి తెర తీశారు. ఇప్పుడు అడ్డంగా బుక్కయ్యారు. ఏకంగా ఫ్యామిలీతో పాటు పరారీ అయ్యారు.ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. ఈయన కూడా కుమారుడి వల్ల కేసుల్లో చిక్కుకున్నారు. ఆయన ఒక్కరే కాదు ఫ్యామిలీ మొత్తం 11 మందిపై ఇప్పుడు సొంత కోడలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. వరకట్నం తో పాటు గృహహింస పాల్పడుతున్నారంటూ సొంత కోడలు ఫిర్యాదు చేయడం మాత్రం సంచలనంగా మారింది. ఏడాది కిందట కుమారుడికి వివాహం జరిగింది. ఇంతలోనే ఈ వివాదం తలెత్తింది. పరిష్కరించాల్సిన పెద్దమనిషి పాత్రలో ఉండగా నిర్లక్ష్యం చేయడంతోనే ఈ పరిస్థితికి వచ్చింది. ఇది కూడా రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు జోగి రమేష్. ఇలా వైసిపి నేతలకు కుమారుల వల్ల తలవొంపులు వస్తుండడం మాత్రం నిజంగా ఆందోళన కలిగించే విషయమే.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ మహోత్సవాల కోలాహలం

**19వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శాకంబరీ ఉత్సవాలు**
**దేదీప్యమానంగా రూపుదిద్దుకుంటున్న దుర్గమ్మ సన్నిధి.**

**విజయవాడ** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే "శాకంబరీ ఉత్సవాలు" సోమవారం ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.

ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ అమ్మవారికి ప్రకృతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో అలంకరించడమే శాకంబరీ ఉత్సవం. భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు మరియు రైతాంగం సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షిస్తూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు 2007వ సంవత్సరంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో దేవస్థాన అర్చక బృందం వరంగల్ భద్రకాళీ ఆలయంలో జరిగే క్రతువులు, శాస్త్ర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఇంద్రకీలాద్రిపై ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిచారు.

నాటి నుండి నేటి వరకు గత 19 సంవత్సరాలుగా దుర్గమ్మ సన్నిధిలో ఈ శాకంబరీదేవి పూజలు నిరంతరాయంగా, వైభవంగా సాగుతున్నాయి. ఈ ఏడాది ఎల్ నినో (ఇశ్రీ ఔత్రిసీ) ప్రభావం వల్ల వర్షాలు లేక మార్కెట్లో కూరగాయల లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ, దేవస్థాన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలకు వెళ్లి రైతులు, వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఆదివారం సాయంత్రం నాటికే సుమారు 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలు ఇంద్రకీలాద్రికి చేరుకున్నాయి. దీనికి తోడు



విజయవాడ కేదారేశ్వర పేట హోల్సేల్ పండ్ల మార్కెట్ నుండి ఈరోజు రాత్రికి మరో 4 టన్నుల పండ్లు విరాళంగా రానున్నాయి. రైతులు ఎంతో శ్రమతో అందించిన కూరగాయలు, పండ్లు ఆలయం వెలుపల అలంకరణల వల్ల వృథా కాకుండా దేవస్థానం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశామని, ప్రాంగణమంతా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని ఈవో వివరించారు. ఈ మహోత్సవాలు జరిగే ఈ మూడు రోజులలోనూ అమ్మవారి దర్శన సమయాలు సాధారణ రోజుల్లో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతాయని, దర్శన సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.

దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని,ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాల్సిందిగా ఈవో కోరారు

# షర్మిళకు సీరియస్.. లైట్ తీసుకున్న జగన్

**హైదరాబాద్ :** షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్‌కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది.ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా





అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారం పోయిన తర్వాత కూడా పాత కక్షలను మనసులో పెట్టుకుని, సొంత చెల్లెలు పట్ల ఇంతటి కఠిన వైఖరి ప్రదర్శించడం ఏమాత్రం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తోడబుట్టిన చెల్లెలు ఆసుపత్రిలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఒక అన్నగా ఉండాల్సిన కనీస నైతిక బాధ్యతను, మానవత్వాన్ని కూడా జగన్ విస్మరించడం ఆయన వ్యక్తిగత రాజకీయ శైలిపై తీవ్రమైన మచ్చగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం, కక్షసాధింపుల కోసం బంధాలను కూడా పూర్తిగా తెంచుకునే స్థాయికి దిగజారారనే అపవాదును ఈ ఘటన ద్వారా జగన్ మూటగట్టుకుంటున్నారని, ఇది భవిష్యత్తులో ఆయన రాజకీయ జీవితానికి మరింత నష్టం చేకూరుస్తుందని విమర్శకులు మండిపడుతున్నారు.

## పనితీరు మారాలి

-మొదటిపేజీ తరువాయి

వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి నుంచి మిషన్ 'శక్తిశాట్'కు ఎంపిక...

-మొదటిపేజీ తరువాయి

తరగతి చదువుతున్న కందుల జెస్సీ, 'మిషన్ శక్తిశాట్'కు భారత్ నుంచి ఎంపికైన 20 మంది బాలికల్లో ఒకరిగా నిలిచింది. ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా ఆమె రికార్డు సృష్టించింది. తన పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో చేసిన ప్రయోగాలే తనకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంచాయని జెస్సీ మంత్రికి వివరించింది. ఏడో తరగతి నుంచే స్పేస్ సైన్స్ పట్ల ఆకర్షితురాలినయ్యానని, మిషన్ శక్తిశాట్‌లో భాగంగా 21 మాడ్యూల్స్‌లో 550 సెషన్ల శిక్షణ తీసుకున్నానని తెలిపింది. భవిష్యత్తులో ఏరోనాటికల్ ఇంజనీర్‌గా స్థిరపడటమే తన లక్ష్యమని ఆమె పేర్కొంది. జెస్సీ సాధించిన విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 22 క్లస్టర్లలో 'స్పేస్ సిటీ క్లస్టర్' కూడా ఉందని, అంతరిక్ష రంగంలో యువతకు అపార అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. అనంతరం మంత్రి, మిషన్ శక్తిశాట్ పోస్టర్‌ను ఆవిష్కరించి, జెస్సీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తిశాట్ డైరెక్టర్, స్పేస్ కిడ్స్ ఇండియా సీఈవో డాక్టర్ శ్రీమతి కేశన్, సంస్కార ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జ్యోత్స్న తిరునగరి, పాఠశాల ఉపాధ్యాయురాలు కె.మణిమాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వస్తున్నారు. హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్‌మాన్ మత్స్యకార గ్రామంలో పర్యటించారు. ఒక్కొక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలోని జీలిక వలస, సీతంపేట గ్రామాల్లో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. మహిళలతో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని ముస్తాపురంలో పర్యటించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలోని మరుపల్లిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనను వివరించారు. చిరు వ్యాపారుల దగ్గరకు వెళ్లి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

### ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు

గుంటూరు జిల్లా తెనాలిలో పర్యటించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి రెండేళ్ల పాలన గురించి వివరించారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల ప్రగతి గురించి వివరించారు. ప్రకాశం జిల్లా దర్శిలో పర్యటించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ప్రజలను అడిగి సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి, డ్రైనేజీ, పింఛన్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### పథకాలు అందుతున్నాయా? లేదా?

అనంతపురం జిల్లా గుమ్మగట్ల మండలం తాళ్లకేర గ్రామంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ పెట్టినప్పటి నుంచి సేవలందిస్తున్న నాయకులను సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమం వివరించారు. శ్రీసత్యసాయి జిల్లా గుడిబండలో పర్యటించిన ఎమ్మెల్యే మీ రాజు మౌలిక వసతుల సమస్యలపై ఆరా తీశారు. వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఆ తర్వాత ఖ+దీఎ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. నంద్యాల జిల్లా డోన్‌లో ఎమ్మెల్యే కోట్ల జయప్రకాశ్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ప్రజలతో మాట్లాడి పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు.

### సిమెంట్ రోడ్లు ప్రారంభం

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండలం ఖ. సముద్రపుగట్టు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, కుమారుడు చింతకాయల రాజేశ్ ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం చేపట్టారు. 22 వార్డులో 50 లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి మరో అడుగు

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అనుభవజ్ఞులైన మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణుల సేవలను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. స్వచ్ఛందంగా ముందుకొచ్చే మహిళలకు అవకాశం కల్పిస్తూ, అంగన్‌వాడీ కార్యకర్తలకు సహాయకులుగా వారిని వినియోగించనుంది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మానసిక వికాసం, నైతిక విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి కలిగిన మహిళలు రోజుకు రెండు గంటల పాటు సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి ఆరేళ్లలోపు చిన్నారులతో సమయం గడపనున్నారు. వారికి నైతిక విలువలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యత, జీవిత పాఠాలు, మంచి అలవాట్లు కథల రూపంలో చెప్పడంతో పాటు ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యాబోధనకు సహకరిస్తారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆధార్‌శిల' సిలబస్‌కు అనుగుణంగా విద్యా కార్యక్రమాల్లో భాగస్వాములై పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందిస్తారు. ఈ విధానం ద్వారా చిన్నారుల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా సామర్థ్యం, సామాజిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. బాపట్ల జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 1,552 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో సుమారు 28 వేల మందికి పైగా చిన్నారులు సేవలు పొందుతున్నారు. ఈ కేంద్రాల్లో కార్యకర్తలకు అదనపు సహకారం అందించడం ద్వారా పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసిన మహిళల అనుభవం, గృహిణుల జీవిత అనుభవాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

స్వచ్ఛంద సేవలకు ప్రాధాన్యం : ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వారికి అనుకూలమైన సమయంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి సేవలందించే వెసులుబాటు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే మహిళా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, గృహిణులు సంబంధిత ఐసీడీఎస్ సూపర్‌వైజర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. అయితే, ఈ సేవలు పూర్తిగా స్వచ్ఛంద ప్రాతిపదికన ఉండనున్నాయని, ఇందులో పాల్గొనే వారికి ఎలాంటి పారితోషకం చెల్లించబోమని ఐసీడీఎస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.



# నాకు ఎవరేం పని చేసినా నచ్చదంటున్న వెంకీ



టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

## పొలిమేర 3 లో యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా..

### మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్‌తో పెరిగిన అంచనాలు!






టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. మొదటి భాగం విజయంతో ఉత్సాహంగా రెండో భాగాన్ని థియేటర్ల కోసం భారీ స్థాయిలో రూపొందించారు. 'పొలిమేర 2' విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. మిస్టరీ, హారర్, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది.ఇప్పుడు మూడో భాగం గత రెండు చిత్రాల కంటే మరింత భారీ స్థాయిలో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' చిత్రంతో అర్జున్ సర్జా మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో మంచి విజయాన్ని అందుకుంది. యాక్షన్ సన్నివేశాల్లో అర్జున్ చూపించిన ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను మెప్పించాయి.ఇలాంటి సమయంలో ఆయన 'పొలిమేర 3'లో భాగం కావడం సినిమాకు మరింత బలం చేకూర్చే అంశంగా భావిస్తున్నారు.

## 'మహేంద్రగిరి వారాహి' రిలీజ్ డేట్ ఫిక్స్..

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా పవన్ కళ్యాణ్..!




సుమంత్ హీరోగా, దర్శకుడు సంతోష్ జాగర్లపూడి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'మహేంద్రగిరి వారాహి' విడుదలకు సిద్ధమైంది. ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్లు, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచిన ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 11న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా హీరో సుమంత్ మాట్లాడుతూ, ఈ సినిమా కోసం దాదాపు రెండున్నరేళ్ల పాటు కృషి చేసినట్లు తెలిపారు. మధ్యలో కొన్ని కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యమైనప్పటికీ, చివరకు అనుకున్న స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని చెప్పారు. కథలో ఎన్నో ఊహించని ట్విస్టులు ఉంటాయని, దర్శకుడు సంతోష్ జాగర్లపూడి ప్రేక్షకులకు పూర్తిగా కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందించారని అన్నారు.ఈ సినిమాలో కీలక పాత్ర కోసం నటి ఐశ్వర్యా రాజేశ్‌ను సంప్రదించగా, కథ నచ్చి వెంటనే అంగీకరించారని సుమంత్ వెల్లడించారు. అయితే ఆమె వారాహి అమ్మవారి పాత్రలో కనిపిస్తారా? లేక మరో ప్రత్యేకమైన పాత్రలో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తారా? అనే విషయాన్ని మాత్రం ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ఆ సర్‌ప్రైజ్‌ను ప్రేక్షకులు థియేటర్లలోనే ఆస్వాదించాలని కోరారు. సినిమా బడ్జెట్ గురించి మాట్లాడుతూ, మొదట రూ.10 కోట్లలో సినిమా పూర్తి చేయాలని భావించామని, కానీ కథకు తగ్గట్టుగా విజువల్ ఎఫెక్ట్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో ఖర్చు గణనీయంగా పెరిగిందన్నారు. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, ప్రేక్షకులకు గూస్‌బంప్స్ వచ్చేలా విజువల్స్ రూపొందించామని వెల్లడించారు. దర్శకుడు సంతోష్ జాగర్లపూడి మాట్లాడుతూ, ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనను సంప్రదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికారికంగా ఖరారైన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. చిత్రంలో ఓ ప్రముఖ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాల పాటు ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారని నిర్మాత మధు వెల్లడించారు. అయితే ఆ స్టార్ హీరో ఎవరు అనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచడంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి.

## రిషబ్ శెట్టి 'ఛత్రపతి శివాజీ మహారాజ్'లో భూమి పెడ్నేకర్.. యోధురాలి పాత్రలో బాలీవుడ్ బ్యూటీ!



పాన్ ఇండియా స్టార్ రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న ప్రతిష్టాత్మక చారిత్రక చిత్రం ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్ పై మరో ఆసక్తికరమైన అప్డేట్ బయటకు వచ్చింది. భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితకథ ఆధారంగా ఈ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా హీరోయిన్ ఎంపికకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది.ఈ సినిమాలో బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ కీలక పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఆమె చరిత్రలో తన ధైర్యసాహసాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన బేలవాడి మల్లమ్మ పాత్రను పోషించనుంది. శౌర్యం, త్యాగం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ పాత్ర సినిమాలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. భూమి పెడ్నేకర్ ఇప్పటివరకు ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు తొలిసారి ఇలాంటి చారిత్రక యోధురాలి పాత్రలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కాగా, 'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రిషబ్ శెట్టి, ఇప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ వ్యక్తిత్వం, యుద్ధ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను తెరపై అత్యంత సహజంగా ఆవిష్కరించేందుకు మేకర్స్ భారీ స్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు. దర్శకుడు సందీప్ సింగ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కథ, విజువల్ డిజైన్, యుద్ధ సన్నివేశాలు, సెట్ల రూపకల్పన వంటి అంశాలపై చిత్రబృందం చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటులు అర్జున్ రాంపాల్, వివేక్ ఒబెరాయ్ కూడా కీలక పాత్రలు పోషించనున్నారు. వీరి పాత్రలకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. అయితే చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి కథను ప్రముఖ రచయిత రిషి విర్మాని అందిస్తుండగా, సంగీత బాధ్యతలను జాతీయ అవార్డు గ్రహీత అమిత్ త్రివేది నిర్వహిస్తున్నారు. చారిత్రక చిత్రానికి తగ్గట్టుగా శక్తివంతమైన నేపథ్య సంగీతం, భావోద్వేగభరితమైన పాటలను రూపొందించనున్నట్లు సమాచారం. ఈ ఏడాది చివర్లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం 2028లో ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,